ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 19, సెప్టెంబర్ 2025    16 పేజీలు




16వ పేజీలో...

## నిరాశలో పత్తి రైతు

**పంటపై భారీ వర్షాలు తీవ్ర ప్రభావం**

**రాలుతున్న పూత, పిందె, కాయలు**

**ఆందోళన చెందుతున్న రైతులు**

జూలూరుపాడు, ప్రభాతవార్త

ప్రకృతి విపత్తులు, అకాల వర్షాలు మిగిల్చే నష్టం... ఒక్కోసారి అంతా ఇంతా కాదు.. ముఖ్యంగా వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులకు భారీ వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగులుస్తున్నాయి. లక్షల రూపాయలు అప్పులు చేసి పెట్టుబడి పెట్టి.. పంట చేతికి

**ఖమ్మం, ప్రభాతవార్త:** దివంగత నేత కాంగ్రెస్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మానస పుత్రిక ఆరోగ్య శ్రీ పథకం కాంగ్రెస్ ప్రభుత్వంలో అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతున్నాయి. వైయస్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ సేవలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని ఆయన చూపిన మార్గాన్ని ఈ ప్రభుత్వం చివరి వరకు తీసుకువెళ్తుందని నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సభలలో ఘంటపదంగా ప్రస్తావిస్తున్నారు. కానీ జరుగుతున్న పరిణామాలు అందుకు భిన్నంగా ఉంటున్నాయి. గత 11 నెలలుగా తెలంగాణ వ్యాప్తంగా 1400 కోట్ల రూపాయల బకాయిలు ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. కేవలం ఒక నెల బకాయిలు మాత్రమే చెల్లించి కాలాన్ని వెళ్లదీసేందుకు ప్రయత్నం చేస్తుండగా అందుకు నెట్వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ తమకు కనీసం ఖర్చుల అవసరాల కైనా బకాయిలు చెల్లించాలని నోటీసులు జారీ చేశారు. అయినా కూడా ప్రభుత్వంలో కదలిక రాలేదు అనేక దఫాలు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. ఫలితం లేకపోవడంతో చేసేదిలేక నెట్వర్క్ ఆసుపత్రుల అసోసియేషన్ సమ్మె బాట పట్టింది.






# ఆరోగ్య శ్రీ నెట్వర్క్ ఆస్పత్రులపై తనిఖీలకు..

# రంగం సిద్ధం

**సమ్మె చేస్తున్న ఆస్పత్రులపై వైద్యాధికారుల కన్నెర్ర**

**రూ.50 కోట్ల బకాయిలు చెల్లించకుండా దబాయింపులు**

**ఆరోగ్యశ్రీ సేవలకు అడుగడుగునా ఆటంకాలు**

**బిక్కుబిక్కుమంటున్న రోగులు**

2లో..

మంగళవారం అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలను నిలుపుదల చేస్తూ సమ్మె బాట పట్టారు. అందులో భాగంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ సేవలు ఎక్కడకక్కడ నిలిచిపోయాయి. ఖమ్మం జిల్లాకు దాదాపు 50 కోట్ల రూపాయలు బకాయిల రూపంలో రావాల్సి ఉన్నట్లు తెలుస్తుంది. సమ్మె ప్రభావంతో ప్రభుత్వంలో అంతర్మిదనం మొదలైంది . సమ్మె మరింత జటిలం అయితే ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని భావిస్తూ సమ్మె చేస్తున్న ఆసుపత్రిలో పైనే దాడులు మొదలు పెట్టాలని తిరోగమన ప్రయత్నాలకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తుంది. సమ్మె ప్రారంభమైన మరుసటి రోజు నుంచి నెట్వర్క్ ఆస్పత్రుల పై వైద్యాధికారుల కన్నెర్ర ఆరంభమైంది. సమ్మె చేస్తున్న వైద్యులను ఎలాగైనా తమ వైపు తిప్పుకునేందుకు



2లో..

# ట్వీట్టర్ టిల్లు..!

**ముందు నీ ఇంటిని... పార్టీని చక్కబెట్టుకో!!"..**

ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాతవార్త :

నీకు విజన్ ఉందా? నీ నాన్నకు ఉందా తెలుసుకో కేటీఆర్ ... ముందు నీ ఇంటిని, నీ పార్టీని చక్కబెట్టుకో... మూడున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో నువ్వు అమెరికాలో ఉంటావా... ఇండియాలో ఉంటావా అన్నది కూడా రాష్ట్ర ప్రజలకు సందేహమే. దమ్ముంటే రానున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మీ పార్టీ సత్తా చూపించండి" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేటీఆర్‌కు సవాల్ విసిరారు. గురువారం వరంగల్ క్రాస్ రోడ్‌లో కాంగ్రెస్ పార్టీ జెండాను



2లో..

**కేటీఆర్‌పై మంత్రి పొంగులేటి ఫైర్**

**మూడున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో నువ్వు అమెరికాలో ఉంటావో...**

**ఇండియాలో ఉంటావో తెలీదు" అంటూ సెటైర్లు..**

**జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో దమ్ముంటే సత్తా చూపించు" అని సవాల్..**

# సత్తుపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**రాజకీయజన్మనిచ్చినసత్తుపల్లి తోనే నా జీవితం**

**ఈ అభివృద్ధి రాష్ట్రానికి ఆదర్శంగా కావాలి**

**వచ్చే జూన్ నాటికి గోదావరి జలాలు**

**సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి డీఎంఎఫ్టీ నిధులు**

**అర్బన్ పార్కులో కోటి అభివృద్ధి పనులు ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల**

సత్తుపల్లి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

తనకు రాజకీయ జన్మనిచ్చిన సత్తుపల్లినిఅన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తీర్చిదిద్దుతానని రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఇక్కడ చేసిన అభివృద్ధి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తేవడమే కాకుండా ఈ అభివృద్ధిని నలు దిశలా మెచ్చుకునేలా చేయడమే నా జీవిత లక్ష్యం అని

# ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులపై తనిఖీలకు రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

చెప్పిన మాట వినాల్సిందే నన్నే ధోరణిలో తీవ్రమైన ఒత్తిడి తీసుకు వస్తున్నట్లు తెలుస్తోంది. నెట్వర్క్ హాస్పిటల్ ఎక్కడ ఉన్నాయో ఆయా ఆసుపత్రులపై నేడు దాడులు నిర్వహించేందుకు సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తుంది. బకాయిలు అడిగిన ఆసుపత్రులపై దాడులకు దిగటం ఆయా ఆస్పత్రులలో కనీస వసతి సౌకర్యాలు ఎలా ఉన్నాయో తెలుసుకునే అంశంతో వైద్యులపై తీవ్రమైన ఒత్తిడి తీసుకురావడం ఒక్కింత వైద్యులను భయభ్రాంతులకు గురిచేసి అంశంగానే వారు భావిస్తున్నారు. ఆస్పత్రులలో వైద్య సేవలు ఏ మేరకు నాణ్యత ప్రమాణాలు ఉన్నాయి, ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు జారీ చేసిన సర్టిఫికెట్ల ఆధారంగా వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారా ? లేదా? 2025 సంవత్సరం నిబంధనలకు లోబడి అన్ని అనుమతులు ఉన్నాయా? లేవా ?తదితర అంశాలను ఆరోగ్యశ్రీ సేవలు చేసే అర్హత ఏ మేరకు ఉంది తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని వైద్యాధికారులు తనిఖీల పేరుతో నెట్వర్క్ ఆస్పత్రులకి రానున్నట్లు తెలుస్తుంది. నిబంధనల మాటున సమ్మె సమయంలో ఆసుపత్రులపై దాడులు నిర్వహిస్తే ప్రజల్లో తప్పుడు సంకేతం వెళ్లే అవకాశాలు లేకపోలేదు. నయానో భయానో చర్చల ద్వారా సమస్యను సానుకూలంగా మార్చుకోవాలే గాని, రాష్ట్రవ్యాప్తంగా నెట్వర్క్ ఆసుపత్రులపై తనిఖీలు నిర్వహిస్తే ప్రతినెల వారికి రావలసిన బకాయిలు చెల్లించాక లేదా సమ్మె లేని సమయంలో ఆ చర్యకు పాల్పడి ఉంటే సానుకూల వాతావరణం ఉంటుందనడంలో సందేహం ఉండదు. కానీ సమ్మె నోటీస్ ప్రభుత్వానికి అందించి రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశ్రీ సేవలు నిలుపుదల చేస్తున్నట్లు ప్రజలకు తెలిసిన తర్వాత అధికారులు దాడులు నిర్వహిస్తామంటే వ్యతిరేక పవనాలు వీచే ప్రమాదం కూడా లేకపోలేదు. సమయం సందర్భం అనుసరించి సర్కార్ తమ అడుగులు ప్రజా శ్రేయస్ కోసం ప్రజా ఆరోగ్య అవసరాల కోసం ఒక అడుగు వెనకకు వేసి ఇప్పటివరకు ఉన్న బకాయిలలో కొంత అయినా చెల్లించి తర్వాత నిబంధనలను కఠిన తరం చేస్తే ప్రజల్లో ఒక నమ్మకం ఉంటుంది. నెట్వర్క్ ఆసుపత్రుల నిర్వాహకులు రాష్ట్రవ్యాప్తంగా మంత్రులను కలుస్తూ తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తులు చేస్తున్నారు. వైద్యుల పట్ల మంత్రులు కాస్త ఘరుకుగానే సమాధానాలు ఇస్తున్నట్లు తెలుస్తుంది. బకాయిలు కొంత లో కొంతైనా చెల్లించాలని విజ్ఞప్తులు చేస్తున్నారు. ఖమ్మంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను నెట్వర్క్ ఆస్పత్రుల నిర్వాహకులు కలిసి తమకు సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేసి వేడుకున్నారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను ఏ విధంగా పరిష్కరించుకోవాలో ఆలోచన చేయాలే తప్ప, సమ్మె చేస్తున్న ఆసుపత్రులపై తనిఖీలు, దాడులు నిర్వహిస్తే ప్రజలలో ప్రస్తుత పరిస్థితుల్లో వ్యతిరేకత వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది. 11 నెలలకు బకాయిలు చెల్లించకపోగా, బకాయిలు అడిగిన ఆస్పత్రులపై దాడులు చేస్తే అది మంచి పరిణామం కాదనే భావనకు ప్రజలు వస్తారు.ఆస్పత్రులు కూడా తమ నాణ్యమైన వైద్య సేవలను వారు ఏ మేరకు సేవలు అందించారో ఏ నిబంధనలకు లోబడి ఈ పథకంలోకి ఒప్పందం కుదిరించుకున్నారో వాటిని నిరూపించడానికి సిద్ధంగా ఉండాల్సిన అవసరం కూడా ఉంది.

ప్రస్తుత సమస్య బకాయిలు.. చెల్లించాల్సిన బకాయిలు ఎప్పట్లోగా చెల్లిస్తారో స్పష్టమైన హామీ ప్రభుత్వం ఇవ్వాల్సిన అవశ్యకత ఉంది. మరోవైపు అద్దె భవనాలు, కరెంటు కరెంటు చార్జీలు ,వైద్య సిబ్బంది జీతభత్యాలు, ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాడంత లిస్టు అప్పుల బాధతో వైద్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న మాట వాస్తవం కావచ్చు .వారికి కొంతలో కొంతైనా బకాయిలు చెల్లించి నిబంధనలు కఠిన తరం చేయటం వల్ల నిరుపేదలకు ఈ పథకం మరింత దగ్గర చేసి ప్రజల్లో ఒక విశ్వాసాన్ని పొందేందుకు దోహద బాధపడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశ్రీ ద్వారా లక్షలాది మంది ఆరోగ్యం వంతులుగా తయారై క్షేమంగా ఇంటికి వెళ్తున్నారు. ఇటు ప్రభుత్వం గాని అటు నెట్వర్క్ ఆసువత్రులు గాని పంతాలు పట్టింపులకు వెళ్లకుండా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సమ్మెను మరింత కొనసాగించకుండా త్వరితగతిన సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటే సబ్బండ వర్గాలకు మేలు జరుగుతుంది.

# ట్విట్టర్ టిల్లు...!

(మొదటి పేజీ తరువాయి..)

ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన 80కుటుంబాలకు చెందిన వారు కాంగ్రెస్లో చేరగా వారికి మంత్రి స్వయంగా కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఎప్పటికీ మరవలేనివని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాటు ప్రజల కలలను ఛిద్రము చేసిందని మండిపడ్డారు. వారి హయంలో ఒక లక్ష ఇళ్లు ప్రతి సంవత్సరం కట్టివుంటే, పది లక్షల పేద కుటుంబాలకు గృహాలు అందేవి. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల కమీషన్లలో మునిగిపోయింది. పాము కొర్రల్లో విషం పెట్టుకున్నట్లే, వీరంతా ఒళ్లంతా విషం నింపుకుని తిరుగుతున్నారని" ఘాటుగా విమర్శించారు. 2023లో జరిగిన ఎన్నికల్లో నీ నాయన పాలేరులో నన్ను ఓడించడానికి కంకణం కట్టుకుని తిరిగా కాంగ్రెస్ కార్యకర్తలు నన్ను భారీ మెజార్టీతో గెలిపించారని.. పార్టీ ముందు నువ్వెంత బచ్చాగాడివి.. అని మంత్రి పొంగులేటి హెద్దెవ చేశారు. వచ్చే ఎన్నికల్లో నువ్వు నిలబడతావా? నీ మీద బచ్చగాన్ని పెట్టి మళ్లీ పార్టీ గెలిపిస్తుందని కేటీఆర్ కు సవాల్ చేశారు. ఇటువంటి అహంకారపు మాటల వల్లే ప్రజలు బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు బీఆర్ఎస్కు గట్టి బుద్ధి చెప్తారని, అసెంబ్లీ , లోక్ సభ ఎన్నికల్లోనే ప్రజలు వారిని పక్కన పెట్టేశారని మంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్ళు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీ వచ్చాక జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, టీపీసీసీ నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, బొర్రా రాజశేఖర్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, కళ్ళెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, ప్రతాపనేని రఘు, భూక్యా సురేష్ నాయక్, అంబటి సుబ్బారావు, వెంపటి రవి, భుజంగ రెడ్డి, వీరా రెడ్డి, భాస్కర్ నాయక్, ప్రద్యుమ్న చారి, సంగయ్య, కందుకూరి వెంకటనారాయణ, తోట వీరభద్రం, కర్లపూడి భద్రకాళి, బానోత్ దివ్య, బానోత్ హరి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బాణోతు కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

(మొదటి పేజీ తరువాయి..)

మంత్రి అన్నారు. సత్తుపల్లి నీలాద్రి అర్బన్ పార్క్ లో అటవీశాఖ ఆధ్వర్యంలో కోటి రూపాయలతో ఏర్పాటుచేసిన చైన్ లింక్ ఫెన్సింగ్, ఎకో ఫ్రెండ్లీ సఫారీ వెహికల్ ను, డిపోలో నూతనంగా నిర్మించిన మీటింగ్ రూమ్ లను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీసీఎఫ్ బీమా నాయక్, జిల్లా అటవీశాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ లతో కలిసి మంత్రి తుమ్మల గురువారం ప్రారంభించారు. ఫ్రెండ్లీ సఫారీ వెహికల్ లో ఎమ్మెల్యే కలెక్టరు అధికారులతోమంత్రి తుమ్మల స్వయంగా డ్రైవ్ చేస్తూ అర్బన్ పార్క్ మొత్తం పరిశీలించారు. అనంతరం డివిజన కార్యాలయం నందు అటవీ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించి మంత్రి తుమ్మల మొక్కలు నాటి అడవుల సంరక్షణ పర్యవేక్షణ కోసం సిబ్బందికి రక్షణ పరికరాలు మొబైల్ ఫోన్లను మంత్రి తుమ్మల అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ అడవులను పెంచుతూ ప్రతి ఒక్కరు వన సంపదను కాపాడాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. బేతుపల్లి హై లెవెల్ కెనాల్ ఎంసురు ఎత్తిపోతల పథకం వంటి కొన్ని అభివృద్ధి పనులు భగవంతుడు శ్రీరామచంద్రుని ఆశీస్సులతో పూర్తి చేసే అవకాశం సత్తుపల్లి ప్రజలు తనకు అందించారని, వచ్చే జూన్ నాటికి గోదావరి జలాలు తోపాటు కృష్ణా జలాలను ఏం షోరూమ ఒడలానికి తీసుకొస్తానని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. రాజకీయ పార్టీలకు అతీతంగా సత్తుపల్లి కేంద్రంగా గ్రీన్ఫీల్డ్ హైవే, రైల్వే లైన్, నీటిపారుదల సౌకర్యం కల్పన అభివృద్ధి పనులు జరిగేందుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో డిఎంఎఫ్టీ నిధులతో గ్రామాలు అభివృద్ధి చేయటం జరుగుతుందని, ఆయిల్ ఫామ్ పంట సాగు విస్తరిస్తున్న నేపథ్యంలో కల్లూరు గూడెంలో మరో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేస్తున్నామని మంత్రి చెప్పారు. గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి ఇందిరమ్మ పాలనలో నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రుల సహాయ సహకారాలతో అభివృద్ధి పదం వైపు నడిపిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద అన్నారు. అర్బన్ ఫారెస్ట్ సంరక్షణ కోసం అటవీ శాఖకు డ్రోన్ కెమెరాలు అందించడం జరుగుతుందని వెలుగుమట్ల నీలాద్రి అర్బన్ ఫారెస్ట్ సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చెప్పారు. వీకెండ్ స్లో పిల్లలు అర్బన్ పార్క్ వచ్చి సరదాగా గడిపేలా ఏర్పాటులు చేయాలని తద్వారా పార్కుకు ఆదాయం పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ చౌదరి, కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు, జేవీఆర్ ప్రాజెక్ట్ అధికారి ఎన్ వి ఆర్ ప్రహ్లాద్, ఎఫ్ డి ఓ వి మంజుల, రేంజర్ స్నేహలత, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కమల్ పాషా, పింగళి శామ్యూల్,అధికారులు అన అధికారులు హాజరైనవారిలో ఉన్నారు.

# నిరాశలో పత్తి రైతు

(మొదటి పేజీ తరువాయి..)

వస్తుందనే ఆశతో ఎదురుచూసే రైతన్న ఆశలను వర్షాలు ఒక్కసారిగా ఆవిరి చేస్తున్నాయి. ఈ ఏడాది వర్షాకాలం సీజన్ నుంచే అత్యధిక వర్షపాతం నమోదు కావడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో రైతులు సాగు చేసిన సుమారు 22 వేల ఎకరాల పత్తి పంటపై వాతావరణం తీవ్ర ప్రభావం చూపుతోంది.. దీంతో వ్యవసాయ పెట్టుబడులకు తాము చేసిన అప్పులు ఎలా తీరుతాయంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు. తొలకరి సీజన్లో వర్షాలు అనుకూలంగా ఉండటంతో రైతులు పత్తి పంట సాగు పనులను ముమ్మరం చేశారు. పత్తి విత్తనాలు మొలకెత్తిన నాటి నుంచి దాదాపు రెండు నెలలుగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. మండలంలో గత 30 ఏళ్లుగా రైతులు పత్తి పంటను ప్రధాన పంటగా అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. మొక్కలు ఏపుగా ఎదిగి పూత, పిందె, కాయలు ఏర్పడుతున్న దశలో అధిక వర్షాలు కురుస్తుండటంతో పంట నేల పాలవుతోంది. దీంతోపాటు రైతులు సాగు చేస్తున్న హైబ్రిడ్ వంగడపు విత్తనాల పంట కాలపరిమితి 90 నుంచి 140 రోజులు మాత్రమే ఉండడం, ఇదే తరుణంలో భారీ వర్షాలు కారణంగా దిగుబడులు తగ్గుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది కూడా వ్యవసాయ సీజన్లో భారీ వర్షాల కారణంగా పత్తి పంట దిగుబడులు గణనీయంగా తగ్గాయి. ఇంతేగాక మార్కెట్లో ధర కూడా అంతంత మాత్రమే ఉండటంతో రైతులు అప్పులు పాలయ్యారు. పత్తి పంటపైనే ఆశలు పెంచుకున్న రైతులు ఈ ఏడాది కూడా అత్యధిక విస్తీర్ణంలో పంటను సాగు చేశారు. ఇప్పటికే ఎకరాకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చు కలుపుకొని దాదాపు రూ. 40 వేల వరకు పెట్టుబడి అయిందని రైతులు వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పత్తి పంట దిగుబడులు గణనీయంగా తగ్గే అవకాశం కనిపిస్తుండటంతో రైతులు మదన పడుతున్నారు. ప్రతి ఏటా దసరా పండుగ నాటికి పత్తి తీతలు ప్రారంభం కావడంతో మార్కెట్లో పత్తి కొనుగోళ్లు ప్రారంభం అయ్యేవి. కానీ ఈ ఏడాది దసరా పండుగ సమయం సమీపిస్తున్నా ఏపుగా ఎదిగిన పత్తి చేలల్లో పూత, పిందె లేకపోవడంతో రైతులు బిక్కమొహం వేస్తున్నారు. ఏది ఏమైనా ఈ ఏడాది భారీ వర్షాలు పత్తి పంటపై తీవ్ర ప్రభావం చూపుతుండడంతో రైతులు నిరాశ చెందుతున్నారు.

# అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల రూపాయలను దాచుకొని దోచుకున్నారు**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం అధికారం చేపట్టినప్పటి నుండి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు అనునిత్యం కృషి చేస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మేకల తండా, కుక్కల తండా, మేడిదపల్లి, తిమ్మక్కపేట, గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్లు సైడ్ కాల్వల నిర్మాణం గ్రామపంచాయతీ కార్యాలయ నూతన బిల్డింగ్ బిటి రోడ్డు శంకుస్థాపన చేశారు. గురువారం ఒక్కరోజే సుమారు ఏడు కోట్ల 60 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ఒక్కొక్క హామీని అమలు చేసుకుంటూ ఒకపక్క అభివృద్ధి ఒకపక్క సంక్షేమ ఫలాలను రాజీ లేకుండా అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కట్టుకుంటూ పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఇండ్లు రాని నిరుపేదలు ఏ ఒక్కరు నిరుత్సాహ పడద్దని ఆయన తెలిపారు ఇల్లు నిర్మాణంలో ఉన్నవారికి ప్రతి సోమవారం లబ్ధిదారు ఖాతాలో నగదు జమవుతుందని తెలిపారు. గత ప్రభుత్వం డబల్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు నాలుగు లక్షల 50 వేల ఇండ్లను నిర్మిస్తుందని వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు మరో మూడు దఫాల్లో ఇండ్లు మంజూరు అవుతాయని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడు ఆకలితో అలుమటించొద్దని ప్రజా పంపిణీ ద్వారా సన్నబియ్యాన్ని అందిస్తున్నామని 500 కు గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత కరెంటు రైతు భరోసా అరులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. గురుకులాలలో చదివే నిరుపేద పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు కాస్మొటిక్ చార్జీలు పెంచామని ఆయన అన్నారు. గత పాలకులు ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల రూపాయలను దాచుకొని దోచుకున్నారని రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని ఆయన అన్నారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లు మాటలు మాట్లాడుతున్నారని రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ జి. వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు,తహసీల్దార్ విల్సన్, ఎంపిడీవో సిలార్ సాహెబ్, పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావ శివరామకృష్ణ, బీరోలు సొసైటీ చైర్మన్ రామసాయం నరేష్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్ నాయక్, కొప్పుల అశోక్, మండల కాంగ్రెస్ నాయకులు ఒరా వెంకటేశ్వర్లు,జడల నగేష్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై కేసు నమోదు ను ముక్తకంఠం తో ఖండించిన అఖిలపక్షం

## టీ న్యూస్ సాంబశివరావు సాక్షి ఎడిటర్ ధనుంజయ్ పై కేసులు ఉపసంహరించుకోవాలి

*ఖమ్మం సెప్టెంబర్ 18, ప్రభాత వార్త :*

యూరియా కొరతతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యను కవరేజ్ కోసం వెళ్ళిన ఖమ్మం జిల్లా టీ న్యూస్ బ్యూరో సాంబశివరావు,సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి లపై కేసు నమోదు చేయడాన్ని అఖిలపక్ష పార్టీలు ముక్తకంఠంతో ఖండించాయి. తక్షణమే టీ న్యూస్



బృందంపై సాక్షి ఎడిటర్ పై కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో టియుడబ్ల్యూజే టీజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులపై అక్రమ కేసుల అంశంపై టీజిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి సమన్వయకర్తగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, సిపిఐ, కాంగ్రెస్, సిపిఎం, బి ఆర్ ఎస్, టీయూడబ్ల్యూజే ఐ సి యు , న్యూడెమోక్రసీ ఇతర ప్రజా సంఘాలను నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లేందుకు వార్త కవరేజ్ కి వెళ్లిన వారి జర్నలిస్టులపై ప్రభుత్వం నిర్బంధాలు కొనసాగించడం తగదన్నారు.

టీవీ ఛానల్ ను పత్రికలను భజన మీడియా గా మార్చుకున్నందుకు పాలకవర్గం ఇలాంటి నిర్బంధాలు ప్రయోగిస్తుందని విమర్శలు చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక జర్నలిస్టులపై రచయితలపై దాడులు మరింత పెరుగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యను వాస్తవమైన విషయాన్ని వార్తా కథనాలుగా రాస్తే తప్పేంటి అని వారు ప్రశ్నించారు? పాలకవర్గాలు మారిన జర్నలిస్టులపై నిర్బంధాలు యధావిధిగా కొనసాగుతున్నాయని భవిష్యత్తులో జర్నలిస్టులపై కేసు నమోదు చేయాలంటే భయపడేలా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సాంబ, నాగరాజు రాజేష్, సాక్షి ఎడిటర్ ధనుంజయ్ లపై కేసులు ఉపసంహరించుకోకపోతే మరోసారి ప్రత్యక్ష ఆందోళనకు నిర్వహించాలని తీర్మానించారు.

మీడియాపై అణచివేత ధోరణి మానుకోవాలి: సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పి రంగారావుస్వతంత్రంగా ఎదగాలనే మీడియా ఆలోచన నిర్బంధల ద్వారా లోపర్చుకోవాలని ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని రాష్ట్ర కార్యదర్శి పి .రంగారావు అన్నారు యూరియా వార్తలను వాస్తవమైన విషయాలను కవరేజ్ చేసినందుకు రాజ్య ద్రోహం కేసు నమోదు చేయడం అన్యాయమన్నారు. బిజెపి పాలిత ప్రాంతాలలో జర్నలిస్టులపై దాడులు మరింత పెరిగాయని ప్రస్తుతం కాంగ్రెస్ కూడా అదే అదే ధోరణితో వ్యవహరిస్తుందని అన్నారు. కేసును ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

***మీడియాకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారు: సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు బి హేమంతరావు***

గత ప్రభుత్వం హయంలో కొనసాగిన నిర్బంధాలే కాంగ్రెస్ హయాంలో కూడా కొనసాగుతున్నాయని సిపిఐ జాతీయ నేత భాగం



హేమంత్ రావు అన్నారు. మాకు వ్యతిరేకంగా వార్తలు రాస్తే కేసులు నమోదు చేస్తామని బెదిరించడం సరికాదన్నారు.బిజెపి పాలిత ప్రాంతంలో దాడులు ఎక్కువయ్యాయని, తెలంగాణలో యూరియా సమస్యను రాసిన నేతలపై రాజ ద్రోహం కేసులు పెట్టడం ప్రజాస్వామ్యం కాదన్నారు.

***అక్రమ కేసులు మంచి సంప్రదాయం కాదు: పువ్వల దుర్గా ప్రసాద్ కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు***

జర్నలిస్టులపై మా ప్రభుత్వం కక్ష య సాధింపు చర్యలకు పాల్పడదని, ఒకవేళ అక్రమ కేసులు బనాయిస్తే అది మంచి సంప్రదాయం కాదని డిసిసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పి.దుర్గ ప్రసాద్ అన్నారు. గోపవరం లో యూరియా సమస్యను ప్రభుత్వానికి వ్యతిరేకంగా చెప్పాలని అత్యుత్సాహం తో రైతులను రెచ్చగొట్టినట్టు మా దృష్టికి వచ్చిందని రైతు స్వ హస్తాలతో రాసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్టేషన్లో కేసు నమోదు అయిన విషయం తెలిసిందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న అధికార పార్టీలో ఉన్న జర్నలిస్టుల పక్షానే తమ పార్టీ ఉంటుందని పేర్కొన్నారు.

***జర్నలిస్టుల పై వెంటనే కేసు నమోదు చేసే పద్ధతి మానుకోవాలి: రామ్ నారాయణ ఐ జె యు రాష్ట్ర కార్యదర్శి***

జర్నలిస్టులు అనగానే వెంటనే కేసు నమోదు చేసి చర్యలు మానుకోవాలని ఐ జె యు రాష్ట్ర కార్యదర్శి రామ్ నారాయణ అన్నారు. జర్నలిస్టులపై కేసు కుటుంబం మీదనే ప్రభావం ఉంటుందని,కానీ దాని ప్రభావం అధికార పార్టీకి అధికారులకు భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. యూరియా కోసం మంత్రీ తుమ్మల నాగేశ్వరరావు చేస్తున్న కృషిని స్వాగతిస్తున్నాను అని అదే సందర్భంలో కేసులు నమోదు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

***యూరియా కొరత అంశాన్ని కప్పిపుచ్చుకునేందకె కేసులు: బి ఆర్ ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు***

సకాలంలో రైతులకు యూరియా అందించే విషయంలో తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలం అయిందని వాస్తవమైన విషయాలను ప్రసారం చేస్తే తప్పేంటి అని ప్రశ్నించారు? ప్రజలకు వాస్తవాలు తెలియకుండా అడ్డుకునేందుకే మీడియా ప్రతినిధులపై కక్ష సాధింపు కేసులో నమోదు చేసిందని ఆరోపించారు.

***100శాతం కుట్రపూరితమైన కేసు నమోదు చేశారు: అడ్వకేట్ జె ఎ సి చైర్మన్ తిరుమల రావు***

రాజ్యాంగంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబ డుతున్న జర్నలిస్టుపై 100 శాతం కుట్రపూరిత మైన కేసు నమోదు చేశారని అడ్వకేట్ చేసి చైర్మన్ తిరుమల రావు అన్నారు. గవర్నర్ ,దేశ ప్రధానిలపై దాడి చేస్తే నమోదు చేసే సెక్షన్స్ పెట్టి చట్ట విరుద్ధంగా నిర్బంధించే కుట్ర ప్రభుత్వం వైపు నుంచి జరిగిందని తక్షణమే కేసు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

**దుర్మార్గమైన చర్య.. అధికారంలో కి రాగానే మారిపోతారా? :సి పి ఎంకళ్యాణ వెంకటేశ్వరరావు**

యూరియా సమస్య కవరేజ్ కి వెళ్ళిన జర్నలిస్టులు పై కేసు నమోదు చేయడం దుర్మార్గమైన చర్యని సిపిఎం నాయకులు కళ్యాణ వెంకటేశ్వరరావు అన్నారు. ప్రతిపక్షం నుండి అధికారంలోకి రాగానే జర్నలిస్ట్ ను నిర్బంధిస్తారా? అని ప్రశ్నించారు. సిపిఎం



సిఐటియు నిరంతరం జర్నలిస్టుల పక్షాన ఉంటుందని తెలిపారు

***ఉన్నది ఉన్నట్లు రాస్తే ఉలుకెందుకు ? వృత్తిపరమైన ఆటంకాలు సృష్టిస్తే ఊరుకునేది లేదు : ఐ జె యు రాష్ట్ర నాయకులు మాటేటి వేణుగోపాల్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు***

ప్రభుత్వ వైఫల్యాలను ఉన్నది ఉన్నట్లుగా ప్రజలకు వివరిస్తుంటే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కిపడుతుందని ఐజెయు నేతల ప్రశ్నించారు? బాధ్యత కలిగిన జర్నలిస్టులకు వృత్తిపరమైన అడ్డంకులు సృష్టిస్తే సహించేది లేదని తిరుగుబాటు ఉధృతం చేస్తామని వారు పేర్కొన్నారు. జర్నలిస్టుకు ఎక్కడ అన్యాయం జరిగిన తుది పోరుకు ఐజెయు సిద్ధంగా ఉంటుందని వారు తెలిపారు.

***జర్నలిస్టుల రక్షణ చట్టం తేవాలి: కనకం సైదులు చైర్మన్ స్థంబాద్రి మ్యూచివల్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ***

వాస్తవమైన విషయాలు టెలికాస్ట్ చేస్తే ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోవడానికి తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు పోలీసులు ఇతర రాజకీయ నాయకులు స్నేహపూరితంగా వ్యవహరిస్తూ దాడులు కేసులు పెడుతున్నారని. తక్షణమే జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఏకపక్ష నిర్ణయాలతో ప్రభుత్వానికి నష్టం:బొల్లం శ్రీనివాస్ వార్త కవరేజీ విషయంలో ఏకపక్షంగా ఆలోచిస్తూ జర్నలిస్టులపై కేసులను నమోదు చేయడం సరైనది కాదని దీని పర్యావసనాలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుందని శ్రీనివాస్ హెచ్చరించారు.అధికార అహంకారంతో జర్నలిస్టులపై కేసుల నమోదు చేస్తే తిరుగుబాటు బలంగా ఉండేలా ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మోహన్ రావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జితేందర్ రెడ్డి, క్లెయిమెంట్ తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకుల నరేందర్, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి వెంకటేష్ జర్నలిస్టులకు మద్దతుగా మాట్లాడారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వారిలో టీ జె ఎఫ్ టెంజు జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీ కాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, ఐ జె యు రాష్ట్ర నాయకులు మురారి ఎలెక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు మామిడాల భూపాల్, కార్యదర్శి మహేందర్, ఐ జె యు నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, నామా పురుషోత్తం,టి జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దుంపటి భాస్కర్, మందుల ఉపేందర్,ఆర్ టీవీ ఉదయ్, 6టివి హరీష్, శ్రీధర్ శర్మ, చక్రవర్తి, అమరవరపు కోటేశ్వర రావు, రామిశెట్టి విజేత , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, టెంజు నగర అధ్యక్షులు యాలమందల జగదీష్, కార్యదర్శి అశోక్ ఉపాధ్యక్షులు సాయి, కిరణ్, కల్యాణ్, సాయి, , కొమ్ము ఉపేందర్, జీవన్ రెడ్డి వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు సుధాకర్, రంగా నాగేశ్వర రావు, బాబు,సతీష్, పృధ్వీ, శంకర్,ఫోటో గ్రాఫర్ యూనియన్ నాయకులు రాజు, మహేశ్, స్టార్ శ్రీను, రవి శంకర్ టి జె ఎఫ్ నాయకులు ముత్యాల కోటేశ్వరరావు అంతోటి శ్రీనివాస్,నరేందర్, మోదుగు శ్రీధర్, నల్లమోతు శ్రీనివాస్, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, కూరపాటి నరేష్, ఈశ్వరి, తోట గణేష్,బి శేఖర్




## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు.ఒకరు మృతి,

*పినపాక,ప్రభాతవార్త,సెప్టెంబర్ 18.*

ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొని ఒకరు మృతి,మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలో గురువారంచోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు మండలం సింగారానికి చెందిన పాల్వంచ మహేష్ (32)తన మేనకోడల్ని వెంటబెట్టుకొని మండల పరిధిలోని గడ్డంపల్లి బాలిక ఆశ్రమ పాఠశాలలో తన కూతురిని చూడడానికి వచ్చి తిరిగి వెళుతూ ప్రధాన రహదారిపై వచ్చే క్రమంలో ఏటూరు నగర్ నుంచి మణుగూరు వెళుతున్న కారు ఢీకొని ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు వెంటనే స్పందించి 108 వాహనంలో పినపాక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం మణుగూరు 100 పడకల ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మహేష్ మృతి చెందారు.బాలిక తలకు, కాలుకు గాయాలు కాగా చికిత్స అందిస్తున్నారని తెలిపారు. మృతుని సోదరుడు ఫిర్యాదు మేరకు కారు యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇ బయ్యారం ఎస్సై సురేష్ తెలిపారు.

## ముదిగొండలో ఐదు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

*ముదిగొండ, ప్రభాతవార్త*



.మండల పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ ఐదు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. గురువారం తెల్లవారుజామున వద్దేపల్లి మురళీ సీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా పెద్దమండవ గ్రామానికి చెందిన మూడు, గంధసిరికి చెందిన రెండు ట్రాక్టర్లు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసినట్లు సీఐ మురళీ తెలిపారు.

## చెట్టుకు ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18 :*



మణుగూరు మండలంలో ఓ వ్యక్తి ద్విచక్రవాహనం నడుపుకుంటూ చెట్టును ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలై మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మణుగూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు ఏరియా పీవో ఓసీ-2 డ్రిల్ ఆఫరేటర్గా పని చేస్తున్న కె.కుమారస్వామి(36) గురువారం ఫస్ట్ షిఫ్ట ముగించుకుని తన ద్విచక్రవాహనంపై వస్తూ ముత్యాలమ్మనగర్ గ్రామం వద్ద ఒక చెట్టును ఢీకొని తలకు తీవ్రంగా గాయాలవడంతో అక్కడిక్కడే మృతి చెందారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు మణుగూరు సీఐ పాటి నాగబాబు తెలిపారు.

## నిర్మానుషంగా మారిన తహశీల్దార్ కార్యాలయం 38 ఏళ్ళల్లో ఆరుగురిపై ఏసిబి కేసులు

*తల్లాడ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*



తహశీల్దార్ కార్యాలయంలో ఏసిబి అధికారులు దాడి చేసి ముగ్గురిని అదుపు లోకి తీసుకున్న సంఘటనతో తల్లాడ మండలం ఒక్కసారే ఉలిక్కిపడింది. మండల వ్యవస్థ అమలయ్యాక 1989లో మండల పరిధిలోని గొల్లగూడెంకు చెందిన తూము వెంకట నారాయణ, కేశవరావు అనే తహశీల్దార్కు పాత పహణిల మంజూరు విషయంలో రూ. 400 డిమాండ్ చేయడంతో అప్పటి వరంగల్ ఏసిబి అధికారులు కేసు నమోదు చేశారు. 2019లో కలకొడిమలో ఓ రైతు నుండి వీఆర్వో శ్రీనివాసరావు డబ్బు తీసుకుంటుండగా ఖమ్మం ఏసిబి అధికారులు పట్టుకుని కేసు నమోదు చేశారు. అంతకు ముందు రెవెన్యూకు సంబంధించే ఏడి స్థాయి అధికారి కూడా తల్లాడకు చెందిన అప్పిరెడ్డి నుండి డబ్బు తీసుకుంటుండగా పట్టుబడగా తాజాగా బుధవారం రాత్రి ఏకంగా ముగ్గురిని ఏసిబి సిబ్బంది అరెస్టు చేయడంతో అధికారులు ఖంగు తిన్నారు. నిత్యం జనంతో కళకళలాడే తహశీల్దార్ కార్యాలయం గురువారం నిర్మానుషంగా మారగా తమ తోటి అధికారులు ఏసిబికి చిక్కడంతో కార్యాలయానికి హాజరైన సిబ్బంది ముబావంగా కనిపించారు. ఇలా ఎందుకు జరిగిందో అంతుపట్టని ప్రశ్నగా మిగిలిందని సిబ్బందివాపోతున్నారు. ఏది ఏమైనా ఇద్దరు మండల స్థాయి అధికారులు, ఓ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఏసిబి దాడిలో దొరకడంతో మండల అధికారుల్లో వణుకుపుట్టింది.

# గ్రామ పరిపాలన అధికారులుగా వీఆర్వోల ఆగమనం

*బూర్గంపహాడ్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:* రెవిన్యూ వ్యవస్థలో అవినీతి వీఆర్వో స్థాయిలోనే భారీగా జరిగిందనే ఆరోపణలతో గత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను పూర్తిగా రద్దు చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు ఇటీవలే రాష్ట్రవ్యాప్తంగా వీఆర్వో అనే పదాన్ని అప్ గ్రేడ్ చేస్తూ జిపిఓగా గ్రామాలలో విధులు నిర్వహించాలని ప్రతి మండలంలోని తాసిల్దార్ కార్యాలయముకు జిపిఓ లను కేటాయించారు. పాత విఆర్ఓ లకు ఒక ఆప్షన్ ఇచ్చారు మరల జిపివోలుగా విధుల్లో చేరాలనుకునే వారు చేరాలని అవకాశం ఇచ్చారు. ఇందులో భాగంగా బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా 18 గ్రామ పంచాయతీలను 8 క్లస్టర్లుగా విభజించారు. ఒక్కొక్క క్లస్టర్ పరిధిలో



ఒకటి లేక రెండు గ్రామపంచాయతీ లకు వర్తిస్తాయి. గురువారం వరకు తాసిల్దార్ కార్యలయం లో 6 క్లస్టర్లకు గ్రామ పరిపాలన అధికారులు బాధ్యతలు చేపట్టారు. మొరంపల్లి బంజర క్లస్టర్ జిపిఓగా సూర్యకాంతం, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం జిపిఓగా బుల్లారావు, బూర్గంపహాడ్ క్లస్టర్ జిపిఓగా దీపిక, సోంపల్లి క్లస్టర్ జిపిఓగా శ్వేత, సారపాక క్లస్టర్ జిపిఓగా ప్రసాద్ ఇరవెండి క్లస్టర్ జీపీఓగా సీత లు బాధ్యతలు చేపట్టారు. ఇంకా కృష్ణ సాగర్ క్లస్టర్ పినపాక పట్టి నగర్ క్లస్టర్ జిపిఓలు విధులలో చేరాల్సి ఉందని తాసిల్దార్ ప్రసాద్ తెలిపారు.కాగా వీరు గతంలో విఆర్ఓలు గా విధులు నిర్వహించారు.

## సుజ్ఞానపురం గ్రామంలో హెల్త్ క్యాంప్

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*





దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల పిహెచ్‌సి పరిధిలో గల సుజ్ఞానపురం గ్రామంలో డాక్టర్ రేణుక రెడ్డి హెల్త్ క్యాంప్ నిర్వహింఈ క్యాంపులో గర్భిణీ స్త్రీలు ముగ్గురు బాలింతలు నలుగురు మరియు జ్వరంతో ఉన్నవారికి నలుగురికి రక్త పరీక్షలు చేయడం మలేరియా టెస్ట్ కూడా చేయడం జరిగింది మరియు వీరికి ఉచిత మందులు ఇవ్వడం అలాగే ఈరోజు రాపిడ్ ఫీవర్ సర్వే లో ఇంటింటి సర్వే చేయడం యాంటీ లార్వా ఆపరేషన్ చేయడం గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత గురించి మరియు వ్యక్తిగత పరిశుభ్రత గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి భాగ్యవతి హెచ్ ఏ నాగేశ్వరరావు ఏఎన్ఎం భూలక్ష్మి మరియు ఆశా లు పాల్గొన్నారు

# గిరిజన సంక్షేమ శాఖ డైలీ వేజ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలి

**- టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజు**

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:* గిరిజన సంక్షేమ శాఖ డైలీ వేజ్ వర్కర్లు 12 సెప్టెంబర్ 2025 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నారు .ఈ సందర్భంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (గిశిగినీ) జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాజు వారి నిరవధిక సమ్మె శిబిరాలను దీ. 18 సెప్టెంబర్ 2025న ఏ జి హెచ్ ఎస్ రేగుపల్లి 1 మరియు ఏహెచ్ఎస్ ఆర్లగూడెం సందర్శించి వారి యొక్క న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ మరియు ప్రభుత్వ అధికారులు పరిశీలించి పరిష్కరించి వెంటనే సమ్మెను విరమింపజేయాలని కోరారు. గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గత 30 సంవత్సరాలుగా డైలీ వేజ్ వర్కర్లు పనిచేస్తున్నారు రెగ్యులర్ వర్కర్స్ చాలా ఆశ్రమ స్కూల్లో లేరు. ఆశ్రమ పాఠశాలలు నడవాలంటే డైలీ వేజ్ వర్కర్లు తప్పనిసరి అయింది . వారు లేకుండా వంట పనులు మరియు పాఠశాల పరిశుభ్రత టాయిలెట్ స్ క్లీనింగ్ అసాధ్యం .వారి యొక్క సర్వీస్ మొత్తం ఆశ్రమ పాఠశాలలకు అంకితం చేశారు .కొందరు డైలీ వేజ్ వర్కర్లు వృద్ధాప్యం వచ్చినవారు పనిచేయలేని స్థితిలో మానేస్తున్నారు .వారి స్థానంలో వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు. వారికి ఉద్యోగ భద్రత లేదు. అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు వైద్యం కూడా చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నారు .ఆ కాలమరణం చెబితే కూడా వారికి ఏ విధమైన ఆర్థిక సహాయము ఆ కుటుంబాలకు అందడం లేదు. ప్రస్తుతం డైలీ వేర్ వర్కర్లకు రు 26800 చెల్లిస్తుండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత విడుదల చేసిన జీవో నెంబర్ 64 ద్వారా ఐటిడిఏ అధికారులు రూ 11700 మాత్రమే చెల్లిస్తామని చెప్తున్నారు. ఒక్కసారిగా నెలకు 15వేల ఒక వంద రూపాయలు తగ్గిపోవడం వలన వారి యొక్క కుటుంబ పోషణ, పిల్లల చదువులు ,హాస్పిటల్ ఖర్చులు ఇవన్నీ కూడా



చెల్లించడం చాలా భారంగా మారుతుంది .కాబట్టి పాత పద్ధతిలోనే నెలకు 26,800 చెల్లించాలని ప్రతి నెల జీతాలు చెల్లిస్తూ 12 నెలల జీతాన్ని దసరా సంక్రాంతి సెలవుల్లో కూడా అందించాలని కోరుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా పెంచిన మెనూ వలన వాని భారం కూడా పెరిగిందని ఆశ్రమ స్కూల్లో ఇంకా కొత్తగా వర్కర్స్ ను నియమించాలని ప్రస్తుతం పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లను అందర్నీ కూడా రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు విద్యార్థులకు యూనిఫామ్ ఇచ్చే సమయంలో వర్కర్లు కూడా రెండు జతల యూనిఫామ్ అందించాలని కోరుతున్నారు. అదేవిధంగా ప్రతి డైలీ వేజ్ వర్కర్ కు 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని, వేతనంతో కూడిన వారాంతపు సెలవులు మంజూరు చేయాలని కోరుతున్నారు .నల్గొండ జిల్లాలో డైలీ వేజ్ వర్కర్లకు టైమ్ స్కేల్ ఇస్తున్నారు కాబట్టి ప్రతి జిల్లాలో కూడా డైలీ వర్కర్ కు మినిమం టైమ్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో రేగుబల్లి 1 మరియు ఆర్లగూడెం డైలీ వర్కర్లు పాల్గొన్నారు

## ఆచార్య బన్న అయిలయ్యకు మనకాలపు జాషువా సాహిత్య పురస్కారం

**- 28న ఖమ్మంలో ప్రదానం**

*ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:* ఆచార్య బన్న అయిలయ్యకు ఖి మనకాలపు జాషువాఖి సాహిత్య పురస్కారాన్ని ఈ నెల 28న అందజేయనున్నట్లు జాషువా సాహిత్య వేదిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముప్వా శ్రీనివాస రావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . ఖమ్మంలోని జెడ్పీ సమావేశం మందిరంలో 28న సాయంత్రం 6 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి గిరజా మనోహర్ బాబు, ఆచార్య వై. చిన్న అప్పయ్య, డాక్టర్ బి. రాములు, ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఇంకా ఈ సభకు కొత్తపల్లి గురుప్రసాద్, పంజాల ఐలయ్య, కిన్నెర వెంకటేశ్వర్లు, పురిమళ్ళ సునంద, డాక్టర్ బాలు నిర్మల గౌరవ అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలోని జాషువా అభిమానులు, కవులు, రచయితలు, కళాకారులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.




# గిరిజనుల అభివృద్ధి ధ్యేయం

**- ఐటిడిఏ పిఓ బి.రాహుల్**

*భద్రాచలం ప్రభాతవార్త :*



దట్టమైన అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న ఆదివాసి గిరిజనుల సంక్షేమానికి మరియు గిరిజన విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే అన్ని సంక్షేమ పథకాలు నిరుపేదలైన గిరిజన కుటుంబాలకు అందించి వారి జీవనోపాధికి కృషి చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ దిసోం సంస్థ తరపున వచ్చిన బృందానికి తెలిపారు. గురువారం తన చాంబర్లో జార్ఖండ్ రాష్ట్రం దిసోమ్ సంస్థ నుండి వివిధ రాష్ట్రాలకు చెందిన 25 మంది యువ విద్యార్థులు భద్రాచల ఐటిడిఏ ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి పరిశీలనకు వచ్చి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ లు తన ఛాంబర్ లో కలిసి వారు పరిశీలన చేసిన ప్రదేశాల గురించి క్లుప్తంగా వివరించారు. గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న గిరిజన సంక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన మహిళలకు సబ్బులు, మిల్లెట్ బిస్కెట్స్, నాప్కిన్ వంటి వస్తు తయారీ యూనిట్లను, న్యూట్రి బాస్కెట్, చిక్కి యూనిట్, దాల్ మిల్, బ్రిక్స్ తయారీ, న్యూట్రి డ్రైమిక్స్, ఇప్పపువ్వు లడ్లు యూనిట్ మరియు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పై చదువుల కొరకు ఆర్థిక సహాయం, ప్రభుత్వ పథకాల ద్వారా గిరిజనుల కొరకు వివిధ రకాల సంక్షేమ పథకాలు అందించి వారిని ఆర్థికంగా తీర్చిదిద్దు తున్నామని, గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థులకు విద్యను పునాది నుండి బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్స్ మరియు కెరీర్ గైడెన్స్ ఇతర కార్యక్రమాల ద్వారా ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్నామని, వై టి సి ద్వారా నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు పలు అంశాలలో స్వయం ఉపాధి శిక్షణ నుంచి ఉపాధి రంగాల వైపు ప్రోత్సహిస్తున్నామని, ఆదివాసుల సాంస్క ృతి సాంప్రదాయాలను పరిరక్షించేందుకు కృషి చేస్తున్నామని, గిరిజన సంస్క ృతి రాబోయే తరానికి తెలిసే విధంగా గిరిజన మ్యూజియం ఏర్పాటు చేశామని, గిరిజనుల యొక్క గోత్రాలు స్వీకరించి ఇలవేల్పుల గ్రంధాన్ని రూపొందిస్తున్నామని, ఎక్కువ శాతం ఐటిడిఏ ద్వారా నిరుపేద గిరిజన కుటుంబాల సంక్షేమానికి పాటుపడు తున్నామని అన్నారు. దిసోమ్ సంస్థ స్థాపకులు బిరేన్ భాటు మాట్లాడుతూ దిసోమ్ సంస్థ విద్యార్థులు 15 నెలలు దేశ పర్యటనలు చేస్తూ వివిధ ప్రాంతాల్లోని సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుసుకుంటారని, భద్రాచలంలోని ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియం అద్భుతంగా తీర్చిదిద్దారని, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆదివాసి ప్రజలకు మంచి పరిపాలన అందిస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కేరళ రాష్ట్రం నుండి గిరిజ మావిలన్, అస్సాం రాష్ట్రం నుండి మిజింగ్ నర్జరి, మహారాష్ట్ర నుండి మునిర్, ఆంధ్రప్రదేశ్ నుండి శ్రీను సోడే మరియు లెనిన్ సోడే, ఇండిజినెస్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ నుండి పాయం రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పక్షం రోజులు - సేవ పక్షం

కొత్తగూడెం టౌన్ ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన గురువారం కొత్తగూడెం టౌన్ పాత కొత్తగూడెం గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా పక్షం రోజులు సేవ పక్షం కార్యక్రమంలో భాగంగా స్కూల్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం వలన స్వచ్ భారత్ కార్యకర్తలతో కలిసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ పూర్తి పరిసరాలు మన పట్టణం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గుడి అయినా బడి అయినా ఆసుపత్రి అయినా బస్టాండ్ అయిన పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇది ఒక్కరోజు కార్యక్రమంగా కాదు నిరంతరం చేయాల్సిన బాధ్యత భాగస్వామ్యం బిజెపి కార్యకర్తలదని, ప్రజలది అని మోడీజీ స్ఫూర్తిని స్వచ్ భారత్ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం అని అన్నారు. అదేవిధంగా మోడీజీ జన్మదిన సేవాపక్షంలో భాగంగా అనేక కార్యక్రమాలు పక్షం రోజులు చేయాలని, బిజెపి పార్టీ పిలుపులో భాగంగా ప్రభుత్వం ఆత్మ నిర్భర్ భారత్ మేకింగ్ ఇండియా కార్యక్రమాల మీద కొత్తగూడెం పట్టణం పాత కొత్తగూడెం గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థులకు





వ్యాసరచన పోటీలు చిత్రలేఖనం పోటీలు పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. 50 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులకు పాల్గొన్నారు, వ్యాసరచన పోటీలు చిత్రలేఖనం పెయింటింగ్ పోటీల్లో పాల్గొన్న వారికి మొదటి రెండవ మూడవ గెలుపొందిన వారికి మేమెంటోలు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా పక్షం కన్వీనర్ దారా రమేష్, జిల్లా నాయకులు ఎమనూరు శివకృష్ణ, మండల అధ్యక్షులు శీలం విద్యాసాగర్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సలీం స్టేట్ కౌన్సిల్ మెంబర్‌పై డిపాటి రవీందర్, బీజేవైఎం వేణు, చంద్ర గిరి రాము, భవాని ప్రసాద్, జ్యోతి, ప్రమోద్, గుణ, రాజమోగిలి, చారి, పట్టణ మహిళా మోర్చా మాదాసి పద్మ భూక్యా పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యూ జిల్లా 3వ మహాసభలో నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

కొత్తగూడెం టౌన్ ప్రభాతవార్త:



సెప్టెంబర్ 16,17 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉర్దూగర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) జిల్లా మహాసభలు ఎంతో స్ఫూర్తిదాయకంతో జరిగాయని, మొదటి రోజు పట్టణంలో విద్యార్థి ప్రదర్శన, రెండవ రోజు ప్రతినిధుల సభ జరిగాయని, రెండవ రోజు ప్రతినిధుల సభలో గత మహాసభ నుండి జరిగిన విద్యార్థి ఉద్యమ కార్యక్రమాలను చర్చించుకొని, భవిష్యత్ ఉద్యమ కార్యక్రమాలను రూపొందించుకోవడం జరిగిందని, ఈ సందర్భంగా జిల్లా నూతన



కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని గురువారం నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సాంబ ప్రకటించారు. జిల్లా నూతన కార్యవర్గంలో జిల్లా అధ్యక్షుడుగా వి.విజయ్, జిల్లా ఉపాధ్యక్షురాలుగా రాజేశ్వరి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జె.గణేష్, జిల్లా సహాయ కార్యదర్శిగా డి.అరుణ్, కోశాధికారిగా పల్లవి, కార్యవర్గ సభ్యులుగా ప్రశాంతి, దీపిక, లోకేష్, రాజేష్, సందీప్, సంతోష్, జీవన్, జంపన్న, దిలీప్, సాయి కిరణ్‌లు ఉన్నారు. జిల్లా నూతన కార్యవర్గాన్ని 19 మందితో అందులో నాలుగు కోఆప్షన్‌లతో ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను రూపొందించి ఆమోదించుకోవడం జరిగిందని తెలిపారు.

# ఏఐటీయూసీ దిష్టిబొమ్మ దగ్ధం

రుద్రంపూర్ ప్రభాతవార్త:

ఏఐటీయూసీ నాయకులు ఐఎన్టీయుసి సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వారిపై అనుచిత పాట రాసి చర్చాణి మాధ్యమంలో పెట్టి శునక ఆనందం పొందుతున్నారని కొత్తగూడెం హెడ్ ఆఫీస్ పక్కనగల చౌరస్తా నందు ఐఎన్‌టియుసి నాయకుల ఆధ్వర్యంలో ఏఐటీయూసీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. వ్యక్తిగత అననం చేయడం మంచిది కాదని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసినచో ఐఎన్టీయూసీ సహించబోదని మీకు కార్యక్రమం ద్వారా హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కార్పొరేట్ వైస్



ప్రెసిడెంట్ పీతంబర్‌రావు, జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రాజేశ్వరరావు, సెంట్రల్ కమిటీ బ్రాంచ్ కమిటీ, ఫిట్ సెక్రెటరీలు, బ్రాంచ్ సెక్రటరీలు ఆల్ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వేతనంతో కూడిన సెలవును మంజూరు చేయాలి: ఏఐటీయూసీ

**కల్లూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** 20వ తేదీ శనివారం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) జిల్లా మూడో మహాసభ సందర్భంగా వేతనంతో కూడిన సెలవును మంజూరు చేయాలని కోరుతూ మున్సిపాలిటీ మేనేజర్ నాగేశ్వరరావును ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని పెరుగుతున్న పట్టణ విస్తరణకు అనుగుణంగా కొత్త సిబ్బందిని నియమించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను అడ్డుకట్టడానికి భవిష్యత్తు పోరాటాల రూపకల్పనకు నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడానికి ఈ జిల్లా మూడో మహాసభలను నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు తెలిపారు అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఐక్య పోరాటాలు చేయడానికి ఈ మహాసభ వేదిక



కానుందని వివరించారు. ఈ మహాసభకు మున్సిపాలిటీ నుంచి ప్రతి కార్మికులు తరలి వెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు మున్సిపాలిటీ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు అధ్యక్షులు ఊడల కృష్ణ ,కార్యదర్శి వజ్రేమ్మయా ,సుధాకర్, చార్లెస్, తదితరులు మేనేజర్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు.

# నేడు జాబ్ మేళ

**కొత్తగూడెం టౌన్ ప్రభాతవార్త:** ఎంఎస్ఎన్ లాబరేటరీస్ పీవీటీ ఎల్‌టీడీ హైదరాబాద్ నందు పనిచేయుటకు మొత్తం 200ల ఖాళీలకుగాను ఉద్యోగాలు కల్పించేందుకు ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిషద్ డెవలప్మెంట్ ఆఫీస్, ఎంపీడీఓ, అపోసిట్ రామాలయం, బాబు క్యాంప్ కొత్తగూడెం నందు జాబ్ మేళ నిర్వహించబడుతుందని జిల్లా ఉపాధికల్పనశాఖ అధికారి కొండపల్లి శ్రీరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఈ సదావకాశాన్ని 18 నుండి 25 సంవత్సరముల గల నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. డిగ్రీ బీఎస్సీ చదువుకోవటానికి ఆర్థిక సహాయం, వసతి సౌకర్యం కల్పించబడునని, కావున అభ్యర్థులు శుక్రవారం ఉదయం 10 గంటల నుంచే ఇంటర్వ్యూకు సర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో వచ్చి తమ పేరు నమోదు చేసుకోగలరని ఆయన తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# విజయవాడ తరలివెళ్లిన జేబీపీ శ్రేణులు

కొత్తగూడెం టౌన్ ప్రభాతవార్త:



ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలని ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలనే డిమాండ్‌తో జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో విజయవాడలో ధర్నాచౌక్‌లో జరిగే మహాధర్నా కార్యక్రమానికి కొత్తగూడెం నుండి జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ఆధ్వర్యంలో గురువారం భారీ వాహన శ్రేణితో విజయవాడ బయలుదేరారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి వైద్య విద్యను అందించాలనే ఉద్దేశంతో తీసుకువచ్చిన మెడికల్ కళాశాలలో 12 మెడికల్ కళాశాలలను పి.పి.పి పద్ధతిన ప్రైవేటుపరం చేసే ఆలోచనను ఉపసంహరించుకోవాలని కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ అనుబంధ మతోన్మాద బీజేపీ ప్రభుత్వం దళవారీగా రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్రలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని, భారతదేశంలో ఎక్కడ లేని విధంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేస్తున్నారని, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలే కాకుండా అగ్రవర్ణాలలోని పేదలకు కూడా నష్టం వాటిల్లే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని, దీన్ని మేధావులు విద్యావంతులు యువకులు విద్యార్థులు కూటమి ప్రభుత్వ కుటిల ప్రయత్నాలను ఎండగట్టాలని కోరారు కూటమి ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కొరకు తీసుకొచ్చిన జీ.ఓ ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేబీపీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, వినయ్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు మిట్ట నరసింహారావు, పోలే కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్‌డిజి కొత్తగూడెం ఉపాధ్యాయురాలికి ఎడ్యుకేషన్‌లో డాక్టరేట్

కొత్తగూడెం ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:



దోర్బల లక్ష్మీ అనురాధ పరిశోధన ప్రాజెక్ట్‌లో భాగంగా "పర్స్పెక్షన్స్ ఆఫ్ పేరెంట్స్ అండ్ టీచర్స్ ఆన్ ది ఫంక్షనింగ్ ఆఫ్ ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ సెంటర్స్ ఇన్ తెలంగాణ స్టేట్" అనే అంశంపై పరిశోధనకు గాను డాక్టరేట్ పొందడం జరిగినది. ఈ అంశానికి గైడ్ గా డాక్టర్ గోగినేని యశోద వ్యవహరించారు. ఈ అధ్యయనం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ సెంటర్స్ లో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల అభిప్రాయాలు, అనుభవాలు, మరియు ఎదుర్కొంటున్న సవాళ్లను విశ్లేషించి ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులు సాధారణ విద్యలో భాగస్వామ్యులు కావడానికి తీసుకుంటున్న చర్యల ప్రభావాన్ని ఈ పరిశోధనతో వెలుగులోకి తీసుకురావడం జరిగినది. ఈ ఎడ్యుకేషన్ వలన సమాజంలో అవగాహన పెంచడం, విద్యా విధానాలను మెరుగుపరచడం, మరియు ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు సమాన అవకాశాలు కల్పించడం ఈ అధ్యయనం ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమం లో ఎస్ ఆర్ బ్రాంచీల డిజియం లక్ష్మణరావు, కొత్తగూడెం జోనల్ ఇంచార్జి సతీష్, ఎస్ ఆర్ డిజి ప్రిన్సిపల్ తిరుమల్ రెడ్డి, రామారావు, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర బృందం పాల్గొని అభినందించారు.

# కొనసాగుతున్న రైతులకు భోజన వసతి కార్యక్రమం

**-పాల్వంచ రైతులకు సరిపడా యూరియా అందించండి**

**- కాంపెల్లి కనకేష్ పటేల్**

పాల్వంచ టౌన్ ప్రభాతవార్త:





యూరియా బస్తాల కోసం పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ కార్యాలయం వద్ద ఉదయం నుండి వేచి ఉంటున్న రైతులకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ నాలుగవ రోజు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు సంకుబాపన అనుదీప్, జిల్లా నాయకులు భూక్య చందు నాయక్‌లు హాజరయ్యారు.ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ.. పాల్వంచ మండలంలోని దూర ప్రాంతాల రైతులు యూరియా కోసం ఉదయాన్నే వచ్చి క్యూ లైన్‌లో సాయంత్రం వరకు వేచి ఉంటున్నారని అందుకే వారికి గత నాలుగు రోజుల నుండి మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్నానని, మనకి అన్నం పెట్టే రైతుల కడుపు నింపడం చాలా సంతృప్తిగా ఉన్నదని, రైతులు కష్టపడి పంటలు పండిస్తేనే సమాజం లోని ప్రతి ఒక్కరికి అన్నం దొరుకుతుందని, అలాంటి రైతులే పస్తులు ఉండాల్సి వస్తే కళ్ళ ముందు చూస్తూ ఎలా వారికి సహాయం చేయకుండా ఉంటామని, రాబోయే రోజులలో పాల్వంచ సొసైటీ ఆఫీస్ వద్ద రైతులు భోజనాల కోసం ఇబ్బంది పడితే ఇలాగే భోజన సదుపాయం ఏర్పాటు చేస్తానని ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని అన్నారు. సమాజంలోని సహృదయం గల దాతలు రైతులకు ఏదో ఒక విధంగా సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. పాల్వంచ పట్టణ, మండలంలోని రైతులకు సరిపడా యూరియాని తక్షణమే అందించాలని యూరియా అందక పొలాలు ఎండిపోతున్నాయని రైతులకు ఒక్క బస్తా యూరియా ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని రైతులకు తగినంత యూరియా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.నేడు రైతులకు భోజనం కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినటువంటి లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు సంకుబాపన అనుదీప్, జిల్లా నాయకులు భూక్య చందు నాయక్ లు మాట్లాడుతూ గత 50 రోజులుగా యూరియా కోసం రైతులు సొసైటీ కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారని, రైతులకు సరిపడా యూరియా అందించడం ఈ ప్రభుత్వానికి సాధ్యపడటం లేదని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని, రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడంతో రైతుల పడుతున్న బాధను చూసి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో తన సొంత డబ్బులతో తెలంగాణ రాష్ట్రంలోనే మొట్ట మొదటిగా పాల్వంచలో రైతులకు గత నాలుగు రోజులుగా మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేయడం సంతోషకరమని, అన్నం పెట్టే అన్నదాతలకే భోజనాలు ఏర్పాటు చేస్తున్నటువంటి కాంపెల్లి కనకేష్ పటేల్ కు రైతుల తరఫున, బిఆర్ఎస్ పార్టీ తరఫున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు సంకు బాపన అనుదీప్, జిల్లా నాయకులు భూక్య చందు నాయక్, బిఆర్ఎస్ నాయకులు సంగ్లోత్ రంజిత్, మారుమూళ్ల కిరణ్, పూజాల ప్రసాద్, ఆలకుంట శోభన్, గంగాధరి పుల్లయ్య, వల్లపిన్ని వెంకటేశ్వర్లు, పోసారపు అరుణ్, కుమ్మరికుంట్ల వినోద్, కాంపెల్లి నవీన్, కనకరాజు, గజ్జెల రితిక్, కూరెల్లి మురళి మోహన్, ఆలి,బర్ల క్రాంతి, వంశీ, పిల్లి సాయి, తోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్ ప్రభాతవార్త:



పాల్వంచ మున్సిపాలిటీలోని అన్నీ వార్డుల్లో అధికారులు మౌళిక సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని 7 వార్డు గట్టాయిగూడెంలో గురువారం కొత్వాల పర్యటించారు. అసంపూర్తిగా ఉన్న డ్రైన్ లు, రోడ్లు పారిశుధ్యంను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాలైన పారిశుధ్యం, మంచినీటి సరఫరా, రోడ్లు, డ్రైన్ లు ఏర్పాటు వంటి సదుపాయాలను అధికారులు కల్పించాలన్నారు. మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ రవి కుమార్ ను మెరుగైన పారిశుధ్య పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్, గట్టాయిగూడెం ప్రాంత వాసులు పట్టా వీర కుమార్, కంపాటి దుర్గా ప్రసాద్, రేగులగడ్డ రాము, గుర్రం వెంకటరత్నం, గడ్డం వంశీ, మేదర వేణు, గడ్డం శ్రీనివాస్, వాడపల్లి ఇసాక్, గడ్డం ముత్యం, పోతురాజు బాబూ, కొత్తపల్లి రాజారావు, పట్టా భారతి, ఎల్లంగి సీత, గడ్డం విజయ్, బండి అచ్చమ్మ, వరలక్ష్మి, గడ్డం శ్రీలత, నక్క వసంత తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛభారత్ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు

**- ప్రజల్లో సేవా భావాన్ని పెంపొందించడమే లక్ష్యం**

**- బిజెపి పార్టీ అన్నపురెడ్డిపల్లి మండలాధ్యక్షుడు జుబ్బూరు రమేష్**

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 18(ప్రభాతవార్త):





భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినంను పురస్కరించుకొని దేశమంతటా భారతీయ జనతా పార్టీ సేవాపక్షం కార్యక్రమాల్లో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమమును బిజెపి పార్టీ అన్నపురెడ్డిపల్లి మండలాధ్యక్షుడు జుబ్బూరు రమేష్ ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి మండలంలో నాయకులు,కార్యకర్తలు గురువారం నిర్వహించారు.అన్నపురెడ్డిపల్లిలోని రామాలయ ఆవరణం,రాజాపురం గ్రామంలోని ప్రధాన సెంటర్లోని ప్రాంతాన్ని శుభ్రపరచి.స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రజల్లో సేవా భావాన్ని పెంపొందించడమే కార్యక్రమాల లక్ష్యంమని. జుబ్బూరు రమేష్ విశ్లేషించారు.కార్యక్రమంలో బిజెపి పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల మాజీ అధ్యక్షుడు బాలవెంకట్ రెడ్డి.బిజెపి పార్టీ ఓబీసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జలంగి కృష్ణ. బిజెపి పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల ప్రధాన కార్యదర్శి నాగల నరసింహారావు. కార్యదర్శి మొగిలి రామకృష్ణ, నాయకులు రాచకొండ వెంకటేశ్వరరావు. చిన్నం అప్పారావు. పుల్లూరు వెంకటేశ్వరరావు. చల్లపల్లి వెంకటేశ్వరరావు. రాఘవరపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్ముగూడెం పెద్దమ్మ తల్లి ఆలయంలో చోరీ

**- సుమారు రూ 2.50 లక్షల ఆభరణాలు, నగదు అపహరణ**

జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబరు 18:



మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో ఉన్న పెద్దమ్మతల్లి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం అర్ధరాత్రి చోరీకి పాల్పడ్డారు. సుమారు రూ 2.50 లక్షల విలువ కలిగిన ఆభరణాలు, నగదు అపహరించారు. ఆలయ కమిటీ చైర్మన్ లాలునాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుర్తు తెలియని వ్యక్తులు ఆలయం గేటు తాళాలు పగలగొట్టి ఆలయం లోపలికి చొరబడ్డారు. ఆలయం తలుపు తాళాన్ని కూడా పగలగొట్టి అమ్మవారికి సంబంధించిన నాలుగు బంగారపు పుస్తెలు, ముక్కుపుడక, వెండి పట్టీలు, మెట్టెలతో పాటు హుండీని సైతం పగలగొట్టి నగదును అపహరించారు. ఉదయం ఆలయాన్ని శుభ్రం చేసేందుకు వెళ్లిన వ్యక్తి చోరీ జరిగిందని గుర్తించి ఆలయ కమిటీ చైర్మన్ కు తెలిపారు. దీంతో కమిటీ సభ్యులు ఆలయం వద్దకు వెళ్లి చూడగా సుమారు రూ. 2.50లక్షల విలువ చేసే ఆభరణాలను ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై బాదావత్ రవి ఆలయాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. క్లూస్ టీం ప్రత్యేక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వేలిముద్రలను సేకరించారు. పోలీసులు చోరీ సంఘటనలను సీరియస్ గా తీసుకున్నట్లు తెలుస్తోంది.

# మండల కేంద్రంలో శాశ్వత ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి

**- ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చాంద్ పాషా**

జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18:



మండల కేంద్రంలో శాశ్వత ఆధార్ కేంద్రం లేకపోవడం వలన ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని, జిల్లా అధికారులు స్పందించి ఆధార్ కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా గురువారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలో ఆధార్ కేంద్రం లేకపోవడంతో అన్ని వర్గాల ప్రజలు కొత్తగూడెం, సుజాతనగర్, చండ్రుగొండ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. విద్యార్థులు, పింఛన్ లబ్ధిదారులు ఆధార్ కేంద్రం అవసరం కోసం నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి జూలూరుపాడు మండల కేంద్రంలో శాశ్వత ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని ఆయన జిల్లా అధికారులను కోరారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమస్యలను పరిష్కరించండి

- బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ మంజూరు చేయాలి
- విద్యారంగం పట్ల నిర్లక్ష్యం తగదు
- ఏఐఎస్ఎఫ్ నేత లక్ష్మణ్



**బోనకల్, ప్రభాతవార్త :**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోనకల్ లో గురువారం ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు సమస్యలు విలియతాండం చేస్తుంటే ప్రభుత్వం అంటి అంటనట్టుగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ కనీసం విద్యారంగం పట్ల విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందన్నారు. విద్యారంగం పట్ల గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబించిందో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విద్య వ్యతిరేక విధానాలని అవలంబిస్తుందన్నారూ శిథిలావస్థకు చేరుకున్న భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించి విద్యార్థుల అనుగుణంగా మరుగుదొడ్లు మూత్రశాలను మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పిస్తామని ప్రభుత్వ విద్యారంగానికి పెద్దపీటమేస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం నేటికీ హామీలు అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని అదేవిధంగా బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ మంజూరు చేయాలని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్ర ప్రభుత్వంపై ఆందోళనకు సిద్ధం అవుతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా. వంశి మనోజ్ ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు సాయి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




# ఇసుక అక్రమ రవాణా చేపడితే చర్యలు తప్పవు

- ఎమ్మార్వో సునీత ఎలిజిబెత్

**ప్రభాతవార్త ముదిగొండ:**

ముదిగొండ మండల పరిధిలోని పెద్దమండవ గ్రామం మున్నేరు వాగులో ముదిగొండ రెవిన్యూ పరిధిలోని ఇసుకను కొంతమంది ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేస్తున్నట్లుగా ముదిగొండ తాసిల్దార్ కు పెద్దమండవ గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు వినతి పత్రాలు అందజేశారు. దీనిపై స్పందించిన తాసిల్దార్ చిన్న మండవ గ్రామం వైపు ఉన్న ముదిగొండ రెవెన్యూ పరిధిలోని మున్నేరు వాగు నుండి ఇసుక తరలించడానికి ఎటువంటి అనుమతులు లేవని అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అక్రమ ఇసుక రవాణా దారులను హెచ్చరించారు.

# మట్టి మాఫియాపై పోరుకు సిద్ధమైన సిపిఎం


- 22న జమలాపురం నుండి ఎరుపాలెం వరకు పాదయాత్ర
- తాసిల్దార్ కార్యాలయం ముట్టడి వంటావార్పు పిలుపు



**మధిర సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :**

నియోజకవర్గ పరిధిలోని ఎరుపాలెం మండలం లో కొనసాగుతున్న మట్టి మాఫియా పై పోరుకు సిపిఎం పార్టీ పిలుపునిచ్చింది. ఈనెల 22న జమలాపురం నుండి ఎరుపాలెం తాసిల్దార్ కార్యాలయం వరకు పార్టీ శ్రేణులతో ప్రజలతో పాదయాత్రను నిర్వహించి తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య వెల్లడించారు. ఈ మేరకు ఇప్పటికే పలుమార్లు అధికారులకు వినతిపత్రాన్ని అందజేయడంతో పాటు అటవీ భూముల నుండి అక్రమంగా తోలకాలు చేస్తున్న మట్టి రవాణాపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై తీవ్రంగా విమర్శలు చేశారు. జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి కొంతమంది అధికారం రాజకీయ పార్టీల ముసుగులో చేస్తున్న ఆగడాలను నిలువరించకపోగా, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండగా అక్రమ రవాణా చేస్తున్న వారు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. భీమవరం గ్రామ పరిధిలో 190 సర్వే నెంబర్ లో అక్రమంగా వేసిన ఫెన్సింగ్ లో కూడా తొలగించలేని పరిస్థితిలో అధికార యంత్రాంగం ఉన్నదని అన్నారు. మండలంలో ప్రకృతి ప్రసాదించిన సహజసిద్ధమైన కొండలు గుట్టలను చెట్లను పిండి చేస్తూ మట్టి మాఫియా ఆగడాలకు పాల్పడుతుందని దీనిని నిలువరించే వరకు సిపిఎం పార్టీ ఉద్యమం చేస్తుందని దివ్వెల వీరయ్య హెచ్చరించారు. 22న జరిగే పాదయాత్ర తహసిల్దార్ కార్యాలయం ముట్టడి వంటవార్పు కార్యక్రమాన్ని ప్రజాస్వామ్యవాదులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించి మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ నాయకులు గొల్లపూడి కోటేశ్వరరావు నల్లమోతు హనుమంతరావు సద్గుర్తి సంజీవరావు నాగులవంచ వెంకటరామయ్య సుబ్బారెడ్డి తదితరులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు.

# సీనియర్ మెకానిక్ నాగేశ్వరరావు మృతి



**మధిర సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :**

మధిర పట్టణానికి చెందిన సీనియర్ మెకానిక్ నాగేశ్వరరావు(65 )గురువారం అకాల మృతి చెందారు. గత 40 సంవత్సరాలుగా మోటార్ సైకిల్ మెకానిక్ గా పనిచేస్తూ, ఒకప్పుడు గుర్తింపు పొందిన రాజ్ దూత్ జావా హెచ్డి బుల్లెట్ ద్విచక్ర వాహనాలను రిపేరు చేసే ఏకైక మెకానిక్ గా ఈయనకు ఈ ప్రాంతంలో గుర్తింపు ఉంది. నాగేశ్వరావు అకాల మృతి పట్ల మెకానిక్ యూనియన్ సభ్యులు, తదితరులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈయనకు భార్య ఒక కుమారుడు కుమార్తెలు ఉన్నారు.

# లంక భూముల యజమానుల పేరుతో అక్రమ వసూళ్ల దందా

- చిన్న మండవ అక్రమాలపై డిప్యూటీ సీఎం ఆగ్రహం..
- ఎట్టకేలకు స్పందించిన ఉన్నతాధికారులు
- ఇరువురు అధికారులపై బదిలీ వేటు
- కీలక వ్యక్తితో పాటు ముగ్గురు పై కేసు నమోదు

**చింతకాని సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :**

ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ అక్రమంగా మున్నేరు నుండి డబ్బులువసూల్ చేస్తూ రోజువారి లక్షల్లో సంపాదిస్తున్న అక్రమార్కులపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కన్నెర్ర చేయడంతో ఇప్పటివరకు నిద్ర నటిస్తున్న ఉన్నతాధికారులు స్పందించారు. బుధవారం చింతకాని మండలంలో పర్యటించిన డిప్యూటీ సీఎం తాసిల్దార్ ఎంపీడీవో ఎస్ఐలను మున్నీరు నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక అక్రమ కలెక్షన్లు ఇందిరమ్మ ఇళ్లకు సరఫరా చేస్తున్న ఇసుక కూపన్లపై అక్రమ దందా అంశాలపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీంతో చిన్న మండవ వద్ద మున్నేరు నదినీ ఆనుకొని తమకు ఉన్న పట్టా భూమిలో మేటవేసిన ఇసుక అంటూ రోజువారి వందల ట్రాక్టర్లలో అక్రమంగా వసూళ్లకు పాల్పడుతూ కొంతమంది చేస్తున్న దందాపై అనేక ఫిర్యాదులు ఉన్నాయి. అయినప్పటికీ పర్యవేక్షించాల్సిన స్థానిక అధికార యంత్రాంగం రాజకీయ ముసుగు పేరుతో నియంత్రించే చర్యలు చేపట్టకపోవడం జరుగుతూ వస్తుంది. దీంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా రోజు లక్షల్లో ఆదాయాన్ని ప్రైవేట్ వ్యక్తులు ఆర్జిస్తుండగా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుండడం జరుగుతుంది. ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఉచిత కూపన్లను ఇచ్చి లబ్ధిదారులకు ఇసుకను తరలించుకునేందుకు అవకాశం కల్పించిన విషయంలో కూడా సదరు వ్యక్తులు ట్రిప్పుకు వెయ్యి రూపాయలు కలెక్షన్ చేస్తున్న విషయం డిప్యూటీ సీఎం దృష్టికి రావడంతో దీనిపై విచారణకు ఆదేశించిన ఆయన అధికారులను జరుగుతున్న తంతుపై ప్రశ్నించి ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. అయితే ఆయన ఆదేశాలకు తోడు ట్రాక్టర్ యజమానులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతకాని పోలీసులు ఈ దందాకు ముఖ్య వ్యక్తిగా ఉన్న సయ్యద్ షఫి పై ఆయన కు అనుచరులుగా ఉన్న ముగ్గురు గుమస్తాలపై కేసు నమోదు చేశారు. ఇదే క్రమంలో ఈ అంశంపై ఇప్పటివరకు నిర్లక్ష్యంగా వ్యవహరించిన చింతకాని ఎస్ఐ నాగుల్ మీరా, తాసిల్దార్ కరుణాకర్ రెడ్డిలను బదిలీ చేయడం తో నియోజకవర్గ పరిధిలో అక్రమ దందాలపై పోలీస్ రెవెన్యూ గనుల శాఖ అధికారులు విచారణ లతో పాటు క్షేత్రస్థాయి పరిశీలనకు ఆగమేఘాల మీద రావడం గమనార్హం. నియోజకవర్గంలో అధికారులపై ఎప్పుడు ఆగ్రహం వ్యక్తం చేయని డిప్యూటీ సీఎం మొట్టమొదటిసారిగా చిన్న మండవ అంశంపై దృష్టి సారించడం తో నియోజకవర్గంలోని అన్ని మండలాల అధికారుల్లో కలవరం మొదలైంది. కాగా చిన్న మండవ లంకల భూముల పేరుతో అక్రమంగా పట్టాలను పొంది ఇసుక దందాను కొనసాగిస్తున్న విషయమై లోతైన విచారణ నిర్వహించాలని అందిన ఆదేశాల మేరకు అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిసింది. ప్రధాన సూత్రధారిగా ఉన్న సయ్యద్ షఫీ ముందస్తు సమాచారంతో బుధవారం నుండే పరారీలో ఉన్నట్లు సమాచారం ఇదే విషయాన్ని పోలీసులు పేర్కొనడం కొసమెరుపు.

# ముదిగొండ పిహెచ్‌సిలో స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్

**ముదిగొండ, ప్రభాతవార్త సెప్టెంబర్ 18:**



స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల సూచన మేరకు జి.జి.యచ్ ఖమ్మం కు చెందిన జనరల్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ వై. రమేష్ విధులు నిర్వహించారు. మహిళల ఆరోగ్యం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళల ఆరోగ్యాన్ని కాపాడి వారి కుటుంబాలను బలోపేతం చేయడం ఈ అభియాన్ యొక్క ప్రధాన లక్ష్యం అని తెలిపారు. మహిళల ఆరోగ్యం పై అవగాహన పెంచడం తో పాటు సమహానుకూల వైద్య సేవలు అందించడం ద్వారానే కుటుంబాలు బలపడతాయని డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. ప్రతి మహిళ ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం కీలకమని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ అంకం అరుణాదేవి తెలిపారు. మహిళల పట్ల ప్రత్యేక చొరవ చూపుతూ వైద్య సేవలు అందిస్తామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయుష్ హోమియో వైద్యాధికారి డాక్టర్ నస్రీన్ జహాన్, సిహెచ్ఓ మధుసూదన్ రావు, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు, సూపర్వైజర్లు లత, పద్మావతి, ఆర్బిఎస్కే వైద్యులు సూర్యప్రకాశ్, అమూల్య పాల్గొన్నారు.

# నిషేధిత మావోయిస్టు సభ్యులు లొంగుబాటు

**- జిల్లా ఎస్పీ ఎదుట నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన 6 మంది సభ్యులు లొంగుబాటు**

కొత్తగూడెం క్రైమ్ ప్రభాతవార్త:






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, 81 అండ్ 141 సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమ కొరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన సభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కల్పిస్తున్న సదుపాయాల గురించి తెలుసుకుని, నక్సలిజాన్ని విడనాడి ఇకపై తాము కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ స్థాయిలలో పనిచేస్తున్న ఆరుగురు నిషేధిత మావోయిస్టు పార్టీ సభ్యులు ఏసీఎంస్ - 01, పార్టీ మెంబర్స్-1, మిలీషియ మెంబర్స్ - నాలుగురు గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ముందుకు వచ్చి జనజీవన స్రవంతిలో కలవడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం పోలీసులు నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా ఈ సంవత్సరం జనవరి 2025 నుండి ఇప్పటివరకు వీరితో కలిపి 320 మంది మావోయిస్టు దళ సభ్యులు జనజీవన స్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందారు. తెలంగాణ ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ సరెండర్ పాలసీకి అనుకూలంగా ఆపరేషన్ చేయూత ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నది, దీనిలో భాగంగా మావోయిస్టు కేంద్ర కమిటీ మహిళా సభ్యురాలైన పోతుల పద్మావతి కల్పన మైనక్క సుజాతక్క ది.13.09.2025 న తెలంగాణ రాష్ట్ర డిజిపి గారి ముందు లొంగిపోవడం జరిగినది, పునరావాసంలో భాగంగా ఆమెకు తెలంగాణ ప్రభుత్వం తరుపున లొంగిపోయిన రోజునే 25 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగినది. మావోయిస్ట్ పార్టీ సభ్యులు లొంగిపోయి శాంతియుత జీవనం గడపాలని తెలంగాణ ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాం..

తెలంగాణ ప్రభుత్వం మరియు పోలీసు శాఖ ఆదివాసీల అభివృద్ధి మరియు సంక్షేమం కొరకు కృషి చేస్తున్నారు. ఆదివాసి ప్రాంతాలలో రోడ్లు, పాఠశాలలు, వైద్యశాలలు, తాగునీరు మరియు విద్యుత్తు సౌకర్యాలు చాలా అభివృద్ధి చెయ్యడం జరిగినది. ప్రతి మారుమూల గిరిజన ప్రాంతానికి నాణ్యమైన విద్య మరియు వైద్య సౌకర్యాలు కల్పించడానికి పోలీసు శాఖ కృషి చేస్తున్నది.

ఆదివాసి ప్రజలకు విజ్ఞప్తి, మీరు నమ్మకంతోనో లేదా భయంతోనో మావోయిస్టు పార్టీకి ఎంత సహకరించినా మీ ఆదివాసి ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోవు. కేవలం ప్రజాస్వామ్య ప్రభుత్వాల ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుంది. అభివృద్ధితో కూడిన ప్రజల శాంతియుత జీవనం మా పోలిసుల నినాదం..

ఈ రోజు లొంగిపోయిన (06) మంది మావోయిస్టు దళ సభ్యులకు తక్షణ సహాయంగా ప్రతి ఒక్కరికి 25 వేల రూపాయల చొప్పున మొత్తం నగదు రూ. 1,50,000/- ఇవ్వడం జరుగుతుంది. తదుపరి వారి ర్యాంకుల వారిగా మిగతా నగదును, ఆధార్ కార్డులు మరియు బ్యాంక్ అకౌంట్స్ వచ్చిన తర్వాత వారి బ్యాంకు ఖాతాలలో మిగతా మొత్తం ను చెక్కుల రూపంలో జమ చేయబడును.

# జాతీయ వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

కొత్తగూడెం ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ గురువారం న్యూ ఢిల్లీలోని సుష్మా స్వరాజ్ భవన్, ప్రవాసీ భారతీయ కేంద్రం, మాల్చా లో నిర్వహించిన అస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్, బ్లాక్స్ ప్రోగ్రాం (ఏడీపీ-ఏబీపీ 2.0) భవిష్యత్ దిశ వర్క్‌షాప్ కమ్ మీటింగ్‌కు హాజరయ్యారు.ఎన్ఐటీఐ ఆయోగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాల ప్లానింగ్ సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు. ఆకాంక్షిత జిల్లా మరియు ఆకాంక్షిత మండల ప్రోగ్రాంలలో భాగంగా ఆరోగ్యం, పోషణ, విద్య, వ్యవసాయం, ప్రాథమిక సదుపాయాలు వంటి రంగాల్లో సాధించిన పురోగతిని సమీక్షించారు. ఈ పురోగతిని సాధించటానికి ఎదుర్కొన్న సవాళ్లను చర్చించి, భవిష్యత్ దశల్లో కీలకమైన అభివృద్ధి సూచికలను సంపూర్ణంగా సాధించేందుకు అవసరమైన చర్యలను పరిశీలించారు. రాష్ట్రాల ప్రాధాన్యతలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఎదురయ్యే అడ్డంకులు, కావలసిన నూతన విధానాలపై కూడా చర్చలు జరిగాయి. అదేవిధంగా, ఏప్రిల్ 2026 నుండి అమలులోకి రానున్న ఏడీపీ, ఏబీపీ 2.0 కార్యక్రమాల రూపకల్పన పై సుదీర్ఘ చర్చలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో




ఆకాంక్షిత జిల్లా మరియు ఆకాంక్షిత మండల ప్రోగ్రామ్‌లలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల అనుభవాలను పంచుకున్నారు. అలాగే, తదుపరి దశల్లో జిల్లాకు అవసరమైన ప్రాధాన్యతా అంశాలను వివరించారు.

## ప్రభుత్వ పాఠశాలకు కురిచేటి శ్రీనివాస్ టివి వితరణ

చండ్రుగొండ ప్రభాతవార్త :




చండ్రుగొండ మండలం మారుమూల గ్రామమైన గుర్రాయిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గురువారం లాయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ కురిచేటి శ్రీనివాస్ తన స్వంత ఖర్చులు వెచ్చించి 10 వేల రూపాయల విలువ చేసే టివి ని గురువారం విద్యార్థుల సమక్షంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బి. ప్రవీణ కు అందజేశారు అనంతరం విద్యార్థుల్లోనే నైపుణ్యాన్ని పెంపొందించే అందుకు ఈ టీవీ ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు విద్యార్థులను అడిగిన ప్రశ్నలకు చక్క సమాధానం ఇవ్వడంతో ఆశ్చర్యపోయినారు, విద్యార్థులు అందరకు చాక్లెట్స్, స్వీట్స్ అందజేసినారు, టివి వితరణ చేసిన కురిచేటి శ్రీనివాస్ ను విద్యార్థులు టీచర్లు విద్యార్థుల తల్లిదండ్రులు సన్మానించారు..ఈ సందర్భంగా కురిచేటి శ్రీనివాస్ మాట్లాడుతూ గుర్రాయిగూడెం ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణ మమ్మలి సంప్రదించటం జరిగిందని విద్యార్థుల అవసరతకై టీవీ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్రాయిగూడెం స్కూల్ విద్యార్థుల సమక్షంలో ఈరోజు టీవీ వితరణ చేయడం జరిగిందని అన్నారు, విద్యార్థులు టివిలో వచ్చే వాటిని చూసి అవి చాలా వరకు నేర్చుకుంటున్నారు అలాంటి వాటిపై విద్యార్థులు దృష్టి సారిస్తున్నారు, పిల్లలు టివిలో పాఠాలు లాంటి విజువల్స్ తో చూసి బాగా చదువుకుంటారని ఆశిస్తున్నానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం సూరయ్య పాఠశాల ఉపాధ్యాయురాలు పి కృష్ణకుమారి విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు మాధవి హరీష్ రమేష్ రెడ్డి శైలజ మల్లేశ్వరి శ్రీను నాగరాజు రమేష్ అరుణ తదితరులు పాల్గొన్నారు..

## అంగన్వాడి కొత్త భవనాలు మంజూరుకి కృషి

**- మండలానికి 10 కొత్త భవనాలు ఎమ్మెల్యే..**

**- ముగిసిన అంగన్వాడి టీచర్ల శిక్షణ తరగతులు..**

సత్తుపల్లి సెప్టెంబరు 18 ప్రభాతవార్త :



నియోజకవర్గంలో అద్దె ఇంట్లో కొనసాగుతున్న అంగన్వాడి భవనాల తానే కొత్త భవనాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు చెప్పారు. సత్తుపల్లి ప్రభుత్వ బాలికల హైస్కూల్లో జరుగుతున్న అంగన్వాడీ టీచర్ల మూడు రోజులు పోషణ మాసంశిక్షణ తరగతుల ముగింపు రోజైన గురువారం ఎమ్మెల్యే హాజరై పై విధంగా అన్నారు. అద్దె ఇంట్లో కొనసాగుతున్న అంగన్వాడి భవనాలు కారణంగా పిల్లల ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రతి మండలానికి కొత్తగా 10 భవనాలు మంజూరు చేయాలని బుధవారం రాత్రి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క దృష్టికి తీసుకెళ్లగా ఆమె సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానంద్ అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో అంగన్వాడీ కేంద్రాలకు అందిస్తున్నటువంటి బలమైనటువంటి పోషక పదార్థాలను తల్లులకు పిల్లలకు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని టీచర్లకు ఎమ్మెల్యే సూచించారు. ఏమైనా కేంద్రాల్లో సమస్యలుంటే నా దృష్టికి తీసుకొస్తే తాము ఎల్లవేళలా అందుబాటులో ఉండి మీకు సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు అందించిన యూనిఫామ్ చీరలను ఎమ్మెల్యే టీచర్లకు అందించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మెహ రున్నిసాబేగం, సూపర్వైజర్స్ గంగాజలం, మహాలక్ష్మి, సుజాత, వసంత రాణి, రజిని, రమాదేవి, భవాని, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ ప్రసాదు ఆఫీస్ స్టాఫ్ వెంకటేశ్వర్లు, విజయ్, ప్రసాద్, అంగన్వాడి టీచర్లు హాజరైన వారిలో ఉన్నారు.

## ముగిసిన అంగన్వాడీ టీచర్ల మూడు రోజుల శిక్షణ

పెనుబల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:

కల్లూరు ప్రాజెక్టు పరిధిలోని పెనుబల్లి మండలం టేకులపల్లి మోడల్ స్కూల్ నందు అంగన్వాడీ టీచర్లకు పోషణాభి పదాయిబి అంశంపై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం 16 తేదీ నుండి 18 వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ ఈ మూడు రోజులు శిక్షణ కార్యక్రమంలో ఈసీసీ, ఏడు నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు నవచేతన కార్యక్రమం ద్వారా ప్రేరణ కలిగించడం మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు ఆధార్ శిలా కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూలు, పిల్లల అభివృద్ధి జరిగేలా కేంద్రంలో కార్యక్రమాలను నిర్వహించాలని, గ్రోత్ మానిటరింగ్ తప్పులు లేకుండా చేస్తూ పిల్లలను లోప పోషణ కు గురవకుండా కాపాడటం, దివ్యాంగుల పిల్లలను స్క్రీనింగ్ ద్వారా త్వరగా గుర్తించి వారిలోని శారీరక లేక మానసిక లోపాలను త్వరగా గుర్తించి చికిత్స ద్వారా వారిని నార్మల్ లో తీసుకురావడం వంటి విషయాలపై వివరంగా శిక్షణ ఇవ్వడం జరిగినది అని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని టీచర్లందరూ సద్వినియోగం చేసుకొని గ్రామాల్లోని తల్లులు, పిల్లలకు సరియైన రీతిలో సేవలు అందించాలని కోరారు.

## అడిషనల్ డిసిపి అడ్మిన్‌గా రామానుజం

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:** ఖమ్మం పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా బి రామానుజన్ నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో 12 మంది అదనపు ఎస్పీల కు బదిలీ, పోస్టింగ్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిలో భాగంగా సిర్పూర్ కాగజ్ నగర్ డీఎస్పీగా పనిచేస్తున్న బి రామానుజన్ కు అదనపు ఎస్పీగా పదోన్నతి కల్పించి ఖమ్మం పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీగా పోస్టింగ్ కేటాయించారు. 1991 ఎస్ఐ బ్యాచ్ కి చెందిన రామానుజ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించారు. 2009 లో సీఐగా పదోన్నతి ఉమ్మడి ఖమ్మం,వరంగల్ జిల్లాలోనూ పనిచేశారు. అనంతరం 2017 లో డీఎస్పీగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం సిర్పూర్ కాగజ్ నగర్ డీఎస్పీగా విధులు నిర్వహిస్తూ అదన డీఎస్పీగా పదోన్నతి పొంది ఖమ్మం పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డిసిపి అడ్మిన్ గా నియమితులయ్యారు. జిల్లాలో వివిధ వివిధ హోదాల్లో పనిచేసిన రామానుజ తన పనితీరుతో ఇటు పోలీసు ఉన్నతాధికారుల, అటు ప్రజల మన్ననలను పొందారు.



# ఖమ్మం నగరంలో మహా శుభ్రతా కార్యక్రమాలు

**- పౌర భాగస్వామ్యంతో పరిశుభ్ర ఖమ్మం లక్ష్యం**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త సెప్టెంబర్ 18:**

ఖమ్మం నగరాన్ని మరింత శుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ కార్పొరేషన్ విస్తృత స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టింది. మొత్తం 60 డివిజన్లలో ఒకేసారి శుభ్రతా యజ్ఞం ప్రారంభమవడంతో నగరంలో కొత్త ఊపు కనిపిస్తోంది. రహదారులు క్రమం తప్పకుండా శుభ్రం చేస్తూ, డ్రైన్లను తవ్వి మలినాలను తొలగిస్తూ, బహిరంగ ప్రదేశాల్లో మొక్కలు, పొలాలను కత్తిరిస్తూ అధికారులు కష్టపడుతున్నారు. చెత్త సేకరణ కేంద్రాలను పూర్తిగా తొలగించి అక్కడ శుభ్రత కల్పించడం, వర్షాకాలంలో నిలిచిపోయిన నీటిని తొలగించడం ద్వారా దోమల పెరుగుదలను అరికట్టే ప్రయత్నం చేస్తున్నారు. అలాగే ఖాళీ ప్రదేశాలను శుభ్రపరచడం, నివాస ప్రాంతాల్లో డెంగ్యూ, సీజనల్ వ్యాధులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. ఇక వాడినంత మానేసే ప్లాస్టిక్ ఉత్పత్తులపై నిషేధాన్ని కఠినంగా అమలు చేయడమే కాకుండా, సాధారణ శుభ్రతపై ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు అవగాహన సదస్సులు కూడా




నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల వెనుక ఉద్దేశ్యం స్పష్టమే – ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం, పర్యావరణాన్ని స్థిరంగా ఉంచడం, ప్రతి పౌరునిలో బాధ్యతను పెంపొందించడం. ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో మున్సిపల్ అధికారులు ఈ కార్యక్రమాలను నిరంతరం కొనసాగించేందుకు కట్టుబడి ఉన్నారు. ప్రజలు కూడా తమ పరిసరాల్లో శుభ్రత పాటించి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. శుభ్రమైన ఖమ్మం, ఆరోగ్యవంతమైన ఖమ్మం కోసం ఇది ఒక సంయుక్త ప్రయత్నమని, అందరూ ఇందులో భాగస్వాములవ్వాలని కోరుతున్నారు.




# నిరంతర కృషితో మెరుగైన ఫలితాలు సాధ్యం

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ఒకసారి చేసిన పొరపాట్లను మరోసారి పునరావృతం చేయవద్దు**

**- ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సన్నద్ధం కావాలి**

**ఖమ్మం, విద్యా విభాగం సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :**

విద్యార్థులు నిరంతరాయంగా కృషి చేస్తే మెరుగైన ఫలితాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం రాపర్తి నగర్ లోని టి.జి.ఎం.ఆర్.జె.సి బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. కాలేజ్ లో లైబ్రరీ, పాఠ్యపుస్తకాలు, తరగతి గదులను



తిరుగుతూ సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థినీల తల్లిదండ్రులతో కలెక్టర్ ముచ్చటించారు. పిల్లలకు విద్యావసరాలను కల్పించామన్నారు. విద్యార్థులతో ఆత్మీయంగా సంభాషించి, వారికి ప్రేరణనిచ్చేలా తన జీవిత అనుభవాలను కలెక్టర్ పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లా కేంద్రంలో విద్యార్థినుల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ చాలా క్లిష్టమైన దశ అని, మన భవిష్యత్తు ఇంటర్ పై ఆధారపడి ఉంటుందని, తన జీవితంలో కూడా ఇంటర్ దశలో బాగా రాణించడం వల్ల బిట్స్ పిలానీ లో సీటు వచ్చిందని, తర్వాత సివిల్స్ రాయడం జరిగిందని అన్నారు. ఇంటర్ లో బాగా చదివితే మంచి కెరియర్ లభిస్తుందని అన్నారు. డిగ్రీ, ప్రొఫెషనల్ కోర్సులు చదివేందుకు మంచి కళాశాలలో సీటు సంపాదించడం చాలా ముఖ్యమని అన్నారు. పోటీ పరీక్షల్లో రాణించి మంచి కళాశాలలో సీటు సంపాదిస్తే నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు, మంచి వాతావరణం లభిస్తుందని, మన సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో బయటకు తీసుకొనిరావచ్చని అన్నారు. సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ద్వారా నీట్, జేఈఈ పోటీ పరీక్షలు రాసేందుకు నాణ్యమైన శిక్షణ మంచి నైపుణ్యం కల్గిన అధ్యాపకులు అందించడం జరుగుతుందని, ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు ధీటుగా బోధన ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని రకాల స్టడీ మెటీరియల్స్ అందిస్తామని, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. పోటీ పరీక్షల్లో రాణించాలంటే మనపై మనకు అపార నమ్మకం ఉండాలని, ఏ సందర్భంలో కూడా అపనమ్మకం దరిదాపుల్లోకి రానివ్వద్దని అన్నారు. సక్సెస్ కు షార్ట్ కట్స్ ఉండవని, కష్టపడితేనే మన లక్ష్యాలను మనం చేరుకోవచ్చని అన్నారు. మనం ఒత్తిడి తీసుకుంటే మంచి ఫలితాలు సాధ్యం కాదని, పరీక్షలకు బాగా ప్రిపేర్ అయి ఒత్తిడిని దూరం చేసుకోవాలని అన్నారు. ప్రతి రోజూ ఏ సబ్జెక్టు ఎంత చదవాలి అనే అంశం ముందుగా ప్రణాళిక తయారు చేసుకొని దానిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. జీవితంలో విజయాల కంటే మనం వైఫల్యాల నుంచి ఎక్కువ నేర్చుకుంటామని, ఒకసారి చేసిన పొరపాటు మరోసారి పునరావృతం కాకుండా జాగ్రత్త పడితే మంచి విజయాలు సాధ్యం అవుతాయని అన్నారు. మనం ఇతరులతో ఎప్పుడూ పోటీ పడవద్దని, గతంలో మనకు వచ్చిన ఫలితాల కంటే మెరుగ్గా రాణించేందుకు కృషి చేయాలని, ప్రతి రోజూ ఫ్రెష్ గా స్టార్ట్ చేయాలని, పాత విషయాలను, వైఫల్యాలను ఆలోచిస్తూ సమయం వృధా చేయవద్దని అన్నారు. వైఫల్యాలతో మన ప్రయత్నాలను ఆపవద్దని, తన జీవితంలో కూడా 5వ ప్రయత్నంలో ఐఏఎస్ కు సెలెక్ట్ కావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, మైనారిటీ శాఖ ఆర్ఎల్సీ అరుణకుమారి, ప్రిన్సిపాల్ చుండు అఖిల, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కామంచికల్, దారేడు, పడమటి తండా ఫీల్డ్ అసిస్టెంట్లను సన్మానించిన ఎంపీడీవో

**రఘునాథపాలెం సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:**



రఘునాథపాలెం మండలం లో ఇప్పటివరకు కొనసాగిన కామంచికల్, దారేడు, పడమటి తండా ఫీల్డ్ అసిస్టెంట్లు ఖమ్మం రూరల్ మండలం లోకి వెళ్లిన సందర్భంగా ఆ మూడు గ్రామాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లను రఘునాథపాలెం ఎంపీడీవో అశోక్ కుమార్ ఏపీవో పద్మయ నాయుడు శాలువాలతో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో సన్మానించారు . ఈ మూడు పంచాయతీలు రూరల్ మండలంలో కలవటం వలన ఆ గ్రామపంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లును రఘునాథపాలెం మండల ఆఫీస్ నందు చల్లా వెంకటేశ్వర్లు (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఐఎఫ్ఐటియు) డిబీ రాధిక ( రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఐఎఫ్ఐటియు)గారిని లీఓడీవీ అశోక్ కుమార్ గారు, ఈశీవీ పద్మయ్య నాయుడు గారు, నిది దీపక్ గారు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐఎఫ్ఐటియు తూరుగంటి సూర్యం, రఘునాథపాలెం మండల అధ్యక్షులుఐఎఫ్ఐటియు బరిగేల కోటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు భద్రు, మండల ప్రధాన కార్యదర్శి బాలాజీ ,ఉపేందర్, రవి,వెంకన్న,నాగల్ మీరా,మస్తాన్ మరియు మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లందరూ పాల్గొనడం జరిగింది.

# అర్ధరాత్రి అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

**- మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి తోలుపునూరి దానయ్య గౌడ్**

**రఘునాథపాలెం సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:**



నిజామాబాద్ జిల్లా తాళ్ల రాంపూర్ గ్రామంలో గౌడ కులస్తులపై దాడిని ఖండించిన మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులను అక్రమంగా రాత్రికి రాత్రి అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తో లుపునూరి దానయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్యాయం జరిగిందని, తమ సమస్యలపై స్పందిస్తే వేధించడం సరైనది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పద్ధతులు మానుకోవాలని ఆయన సూచించారు. తక్షణమే తమ కుల పై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ పోలీసులు పోలీస్ అధికారులకు సూచించారు.

# రోడ్డు మీద చెత్త.. జరిమానాతో హెచ్చరిక..!

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త సెప్టెంబర్ 18:**

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో శుభ్రత చర్యలు వేగం పుంజుకున్నాయి. నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు అధికారులు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ రోజు జరిగిన ప్రత్యేక తనిఖీల్లో రోడ్లపై చెత్తను పారేస్తున్న ఘటనలను గుర్తించి, ఐదు టూవీలర్ స్పేర్ పార్ట్స్ మరియు మెకానిక్ షాపులపై చర్యలు తీసుకున్నారు. వారికి కలిపి రూ.7,500 జరిమానా విధించారు. రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవు. ప్రతి ఒక్కరూ మున్సిపల్ సంస్థ సూచించిన విధంగానే చెత్తను ఇవ్వాలి. లేదంటే జరిమానాలతో పాటు, మరింత కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడం లేదు. శుభ్రతపై ప్రత్యేక దృష్టి ఖమ్మం కార్పొరేషన్ ఇప్పటికే నగరంలోని ప్రధాన వీధులు, మార్కెట్ ప్రాంతాలు, కాలనీలలో చెత్త సేకరణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. అయినప్పటికీ కొంతమంది వ్యాపారులు, దుకాణదారులు చెత్తను రోడ్లపై వేస్తున్నారని అధికారులు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యలు కేవలం జరిమానాలతో ఆగవని, భవిష్యత్తులో వ్యాపార లైసెన్సుల రద్దు వంటి నిర్ణయాలు కూడా తీసుకునే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. చెత్త వేయడంపై జరిమానాలు విధించడం సరైన నిర్ణయమేనని పౌరులు అభిప్రాయపడ్డారు. "నగరం శుభ్రంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలి.




అధికారులు తప్పక కఠిన చర్యలు తీసుకోవాలి. అప్పుడు మాత్రమే నిర్లక్ష్యంగా వ్యవహరించే వారు జాగ్రత్త పడతారు" అని పలువురు స్థానికులు తెలిపారు. శుభ్రతను కాపాడటం కేవలం మున్సిపల్ సిబ్బంది పని కాదు. ప్రతి పౌరుడి బాధ్యత. చెత్తను సకాలంలో మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలి. రోడ్లపై వేయడం వలన రోగాలు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. అందువల్ల నగరాన్ని అందంగా ఉంచడంలో అందరూ భాగస్వాములవ్వాలి" అని మున్సిపల్ అధికారులు పిలుపునిచ్చారు.

# మరణించిన హెడ్ కానిస్టేబుల్‌కు నివాళులు అర్పించిన పోలీసులు

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:** కారేపల్లి పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు నిర్వహిస్తూ... ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ కు గురై హైదరాబాద్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న హెడ్ కానిస్టేబుల్ ఇస్లావత్ శివ గురువారం ఉదయం మరణించారు. ఈ నేపథ్యంలో మృతదేహాన్ని మృతిని స్వగ్రామమైన రాజేశ్వరపురం కు తరలించారు. మరణ వార్త తెలుసుకున్న తెలుసుకున్న కారేపల్లి ఎస్సై గోపి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, తోటి పోలీసు సిబ్బంది మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

- సమన్వయంతో ప్రతి ఒక్కరూ పని చేయాలి
- ఎక్సైజ్, పోలీసు శాఖ అధికారులు గంజాయిపై ఉక్కుపాదం మోపాలి
- మీ సమస్యలు వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తా
- మణుగూరు మండల ప్రభుత్వ అధికారుల సమీక్షా సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18 :** నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేని, ఈ విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని, పొరపాట్లు జరిగితే సరిచేసుకోవాలని, మంచిగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా ఇల్లందు క్లబ్ నందు నిర్వహించిన మణుగూరు మండల స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఏర్పడిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపైన ప్రత్యేక సమావేశం నిర్వహించుకుంటున్నామని అన్నారు. ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రతి ఒక్క అధికారి బాధ్యతగా పని చేయాలన్నారు. సమన్వయంతో పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. మీసమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు. మునుపెన్నడూలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ముఖ్యంగా ఎక్సైజ్, పోలీసు శాఖ అధికారులు గంజాయిపై ఉక్కుపాదం మోపాలని, యువత గంజాయి బారిన పడకుండా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ అవగాహన కల్పించాలన్నారు. అడవుల్లో ఉండే పేద పోడు రైతులపైన ఫారెస్టు శాఖ అధికారులు ఎట్టిపరిస్థితుల్లో కేసులు పెట్టివద్దని, పోడు భూములుల్లో పంటలను తొలగించవద్దన్నారు. యూరియా సమస్య తలెత్తకుండా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎట్టి పరిస్థితిలో కరెంటు సమస్య రానివ్వద్దని విద్యుత్ సమస్య ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేయాలన్నారు. వంద శాతం విద్యార్థులు టెన్త్, ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలల్లో ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. అన్ని విభాగాల ఇంజనీరింగ్ శాఖ అధికారులు పెడింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. దసరా పండుగ సందర్భంగా మహిళలు బతుకమ్మ ఆడే, పాడే ప్రదేశాలతోపాటు చెరువుల వద్ద ప్రత్యేకంగా లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో తేళ్లూరి శ్రీనివాసరావు, ఏడీఏ తాతా రావు, మున్సిపల్ కమిషనర్ టి.ప్రసాదరావు, స్పెషల్ ఆఫీసర్ స్వర్ణలత లెనీనా పాల్గొన్నారు.

## పని ప్రదేశాల్లో భద్రతా చర్యలు తీసుకోవాలి

- మణుగూరులో ఉపాధి హామీ కూలీలకు పని ముట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18 :** పని ప్రదేశాల్లో ఉపాధి హామీ కూలీలకు అవసరమైన అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని, ఉపాధి కూలీలకు కొలతల ప్రకారం పని చేయాలని, పని ముట్లను సద్వినియోగం చేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఉపాధి హామీ కూలీలకు పని ముట్లను పంపిణీ చేసి మాట్లాడారు. 2006లో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని, అన్ని వర్గాలకు ఉపయోగపడేలా వ్యవసాయ పని లేని రోజుల్లో పేదలను ఆదుకునే విధంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కొలతల ప్రకారం పని చేసిన వారికి రూ.307 వస్తాయని, ఈ 15 రోజుల్లో మీ ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు. మండల వ్యాప్తంగా రూ.12లక్షల వ్యయంతో 701 టీంలకు 3,503 మందికి ఈ పథకం ద్వారా లబ్ధిపొందేందుకు పని ముట్లను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో తేళ్లూరి శ్రీనివాసరావు, ఏపీవో ఉదయశ్రీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, శివసైదులు, సౌజన్య, కూచుపూడి బాబు, రహీంపాషా, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో వైద్య పరీక్షలు



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18 :** మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో డాక్టర్ నిశాంత్ రావు తహసీల్ధార్ కార్యాలయంలో తహసీల్ధార్‌తోపాటు సిబ్బందికి షుగర్, బీపీ, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్ధార్ అద్దంకి నరేష్, డీటీ రామారావు, ఆర్ఐ గోపి, వైద్య, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వాస్తవలాభాలు ప్రకటించాలి

- మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్




**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18 :** సింగరేణి సంస్థ వాస్తవ లాభాలు ప్రకటించి అందులో 35శాతం వాటా కార్మికులకు అందజేయాలని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీ, బేస్ వర్కుషాపు నందు నిర్వహించిన గేట్‌మీటింగ్‌ల్లో పాల్గొని మాట్లాడారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ గెలిచిన ఏడాదికాలంలోనే యాజమాన్యంతో రెండుసార్లు స్ట్రక్చర్‌మీటింగ్ డైరెక్టర్(పా)తో, ఒకసారి సీఅండ్ఎండీతో నిర్వహించడం జరిగిందన్నారు. సింగరేణి కార్మికుల ప్రతి సమస్యను ఏఐటీయూసీ నాయకత్వ సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. సొంతింటి పథకం, పెరిక్స్ మీద ఇన్‌కంటాక్స్ మినహాయింపు ఇవ్వాలని, మారుపేర్లతో ఉన్న ఉద్యోగుల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఎన్-1 తొలగించి యధావిధిగా ప్లేడే, పీహెచ్‌డీలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఎన్నో సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఈ నెల 9న జరగాల్సిన స్ట్రక్చర్‌మీటింగ్‌ను మాత్రం ఏఐటీయూసీ నాయకత్వం బహిష్కరించిందన్నారు. ఈ నెల 19న జీఎం ఆఫీస్‌వద్ద ఏర్పాటుచేసిన గేట్‌ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్‌ప్రెసిడెంట్ ఎంవీ.రామనర్సయ్య, అసిస్టెంట్ బ్రాంచి సెక్రెటరీ మేకల ఈశ్వర్‌రావు, ఆఫీస్ బేరర్, ఏ.సురేందర్, ఆవుల నాగరాజు, జి.శ్రీనివాసరావు, రవికుమార్, విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, వలీ, కార్తిక్, గౌస్‌భాషా తదితరులు పాల్గొన్నారు.




## అశ్వాపురంలో స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరం

- ఆరోగ్యకరమైన మహిళలే బలమైన కుటుంబాలకు పునాది
- వైద్యాధికారి సంకీర్తన

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18 :**



మహిళల ఆరోగ్యం,కుటుంబ శ్రేయస్సు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన స్వస్తి నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అశ్వాపురం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు గురువారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన మహిళలు ఉన్నప్పుడు బలమైన కుటుంబాలు సాధ్యమవుతాయని అన్నారు.ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో మహిళలకు పలు రకాల ఆరోగ్య పరీక్షలు సేవలు అందించారు.ముఖ్యంగా అసంక్రమిత వ్యాధులైన రక్తపోటు, మధుమేహం వంటి వాటికోసం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. అలాగే మహిళలకు ఎక్కువగా ప్రభావితం చేసే నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్,గర్భాశయ క్యాన్సర్ వంటి వాటిని గుర్తించడానికి స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించారు.సరైన పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కిశోర బాలికలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందించారు. టీబి వ్యాధిని గుర్తించడానికి పరీక్షలు చేశారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులకు అవసరమైన వైద్య సేవలు అందించారు. మానసిక ఆరోగ్యానికి సంబంధించిన కిశోర బాలికల ఆరోగ్య పరీక్షలు,యుక్త వయసులో ఉన్న బాలికలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందించారు. సరైన ఆహారపు అలవాట్ల పై సలహాలు సూచనలు ఇచ్చారు. మానసిక ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలపై కౌన్సిలింగ్ ఇచ్చారు.వృద్ధులు ఆరోగ్య సమస్యల కోసం ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి మోహన్ ఎండి,ఆయుర్వేద వైద్యురాలు అరుణ,సూపర్వైజర్ పుష్పవతి,వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పీఎం నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18 :** ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను బుధవారం మండలంలోని మంచి కంటి నగర్ ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఉమ్మ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో కేక్‌ను కట్ చేసి వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు, పాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశ రాజకీయాలపైనే కాకుండా ప్రజల మనోభావాలపై కూడా ముద్ర వేసిన మోదీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ కృష్ణకుమారి, మండల ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల సురేష్, ఉపాధ్యక్షులు గోపి గాంధీ, రాజేష్ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు చీమల శ్రీలత, యువ మోర్చా మండల అధ్యక్షుడు గొల్లపల్లి సురేష్, కార్యదర్శులు చుంచు పిచ్చయ్య, బ్రహ్మాచారి పాల్గొన్నారు.



## కంపెనీ వాస్తవ లాభాలు ప్రకటించి కార్మికులకు 35 వాటా చెల్లించాలి: ఏఐటీయూసీ

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:



ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యుసీయన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ముట్టడించారు సమస్యలతో కూడిన వినతిపత్రం జీఎం వీసం కృష్ణయ్య కి నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ సింగరేణి లో గత సంవత్సర కాలంగా రెండు సార్లు డైరెక్టర్ (పా )తో ఒకసారి సి అండ్ ఎండీ తో సమావేశం జరిగిన ఒప్పుకున్న అంశాలను కూడ సర్క్యులర్ ఇవ్వకుండా కాలయాపన చేయడం సరికాదని, స్వంతఇంటి పథకంపై కమిటీ వేసిన ఇంతవరకు ఒక సమావేశం జరుగ లేదు.దీనిపై 2009 వ సంవత్సర్నాలో స్వంత యింటి పథకంపై సర్క్యు లర్ ఇచ్చిన అనాడు కార్మికులు ఇష్టం పడలేదు.దాన్నే అమలు చేయండి అంటే కాలయాపన చేయడం వలన కార్మికవర్గం నష్టపోతున్నది.మెడికల్ బోర్డు విషయంలో10సంవత్సరాలనుండి కొనసాగిన ఆనాడు లేని ఏసీబీ బూచి చూపి బోర్డు ఆపడం యాజమాన్యం చేసిన తప్పు, దీన్ని గతంలో లాగా మెడికల్ బోర్డు పెట్టాలని కోరారు. వాస్తవ లాబాలు ప్రకటించి అందులో 35 వాటా ప్రకటించాలి.ఇన్కమ్ టాక్స్ విషయంలో కోల్ ఇండియా మాదిరిగా పెర్క్స్ పై రికవరీ చేసిన వాటిని రిఫండ్ చేయాలంటే సింగరేణి లో లాభల్లో వాటా ఇస్తున్నాము కాబట్టి ఇవ్వలేము అంటుంన్నారు.ఇది కరెక్ట్ కాదు. ఎన్నడూ లేనివిదంగా ట్రాన్స్ఫర్ పాలసీ తెచ్చి కార్మిలను ఇబ్బంది పెట్టె కార్యక్రమాన్ని దీన్ని మార్చమంటే దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు. ఈ పి ఆపరేటర్ల విషయంలో డీటుసి, సిటుబి ఆపరేటర్లకు ఒప్పుకున్నా ఇంతవరకు సర్క్యులర్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు. డిస్మిస్ కార్మికులకు మరొకసారి అవకాశం



ఇవ్వాలని కోరగా నాన్చివేసే ధోరణి కొనసాగిస్తున్నారు. దాన్ని వెంటనే పరిష్కరించాలి. అన్ని క్యాడర్ స్కీంలను పరిష్కరిం చాలని డిమాండ్ చేయగా దానిపైకూడా కాలయాపన చేస్తున్నారు. మారుపేర్ల విషయం పైన యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశంలో అంగీకరించి అడ్వకేట్ జనరల్ నుండి అభిప్రాయం రావాలి అని కాలయాపన చేస్తున్నారు. 2018 నుండి పెండింగ్లో ఉన్న, తిరస్కరించిన డిపెండెంట్ ఎంప్లాయి మెంట్ 2024 సర్క్యూలర్ ప్రకారం అందరికి ఇవ్వాలని కోరారు. సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ హై పవర్ వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేయాలనీ కోరగా నాన్చి వేసే ధోరణి చేస్తున్నారు. అర్హత కల్గిన ఓవర్మెన్ లకు ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేయగానే ఖాళీలు లేవని తాత్సరం చేయడం వలన వాళ్ళ సీనియారిటీ దెబ్బ తింటున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. మైనింగ్ ట్రేడస్మెన్ ల సూటబుల్ జాబ్ విషయంలో యాజమాన్యం ఒప్పుకొని చాలా కాలం అయింది. దీనిపై యాజమాన్యం వైఖరి పట్ల తీవ్రంగా వ్యతిరేకస్తున్నామని దుయ్యబట్టారు.క్లరికల్ ఖాళీలు పూర్తిచేయడంలో పూర్తిగా వైపల్యం చెందారు. రెండు సంవత్సరాల అయిన ఇంతవరకు పరిక్షలు పెట్టక పోవడంవలన కొంతమంది కోర్ట్ కు వెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. ప్లేడె యన్ విషయంలో యాజమాన్యానికి నాయాపైసా నష్టం లేకున్నా దానిపై నిర్ణయం తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నరు. సమస్యలు పరిష్కరించని పక్షంలో గుర్తింపు సంఘంగా సింగరేణి లో సమ్మె చేయడానికి వేనుకాడేది లేదని వారు యాజమాన్యంను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, బ్రాంచ్ సహయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్,ఫిట్ కార్యదర్శులు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, దాట్ల వేంకటేశ్వర్లు, బానోత్ బాలాజీ, జయరాజ్,గుగులోత్ కృష్ణ,బొల్లెద్దుల శ్రీనివాస్, నూనె శ్రీనివాస్, నజీరుద్దిన్, యాకుబ్, దాట్ల శ్రీకాంత్,షేక్ సర్వర్, శ్యామ్ సుందర్, తిరుమలరావు,చిక్కా శ్రీనివాస్, వెంగళ రవి,గుగ్గల్ల శ్రీనివాస్, ప్రసాద్ రెడ్డి, వివి శ్రీనివాస్, రావుజీ, నర్సయ్య, రాజు,మైఖేల్, రామారావు,సామల శ్రీనివాస్, గఫార్, రంజిత్ కుమార్,సురేష్, మురహరి, రవి, చంద్రకళ, శ్వేతా,పద్మ, తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## వినోబాభావే కాలనీలో కార్డెన్ సెర్చ్

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి చంద్రబాను ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక 22వ వార్డు వినోబాభావే కాలనీలో పోలీసు సిబ్బంది గురువారం ఉదయం 6 గంటలకు క్యాషియో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ చంద్రబాను మాట్లాడుతూ కార్డెన్ సెర్చ్ లో దాదాపు 70 పైగా ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు, రెండు కార్లను తనిఖీ చేయడం జరిగింది. ఎటువంటి నమోదు కాయితాలు లేని వాహనాలను స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా నక్సల్స్ ప్రభావిత ప్రాంతమైన ఇల్లందులో అనుమానిత వ్యక్తులు కనబడితే సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, ట్రాఫిక్ అవేర్నెస్, హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్ల జరిగే ప్రమాదాలు, వాహనాలు ఇన్సూరెన్స్ చేయించుకోకపోవడం వల్ల జరిగే ప్రమాదాలు వాటి వల్ల ఎదురయ్యే నష్టాల గురించి స్థానిక యువతకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సిఐ తాటిపాముల సురేష్, టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సైలు హసీనా, సూర్య, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన కూసుమంచి గురుకుల విద్యార్థులు

*కూసుమంచి, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త) :*

సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి అసోసియేషన్ కబడ్డీ పోటీల్లో ఎంజేపీ కూసుమంచి విద్యార్థులు ఏ.నాగరాజు 9వ తరగతి, యస్.విఘ్నేష్ 10వ తరగతి అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో విజయం సాధించి, రాబోయే 35వ తెలంగాణ రాష్ట్ర అంతర్జిల్లాల సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు (నిజామాబాద్) ఎంపికయ్యారు.ఈ సందర్భంగా బీసీ గురుకుల ఆర్సీఓ సీహెచ్ రాంబాబు మాట్లాడుతూ ఈ విజయం విద్యార్థులకు ప్రేరణాత్మకమైందన్నారు. క్రీడలలో కృషి, పట్టుదలతో రాణించిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మరింత ప్రతిభ కనబరుస్తారని నమ్మకం ఉందన్నారు. ప్రిన్సిపాల్ పేరబోయిన మల్లయ్య, పీఈటీ నరసింహ, పీడీ



వెంకటరావుతో పాటు ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది అందరూ విద్యార్థులను అభినందించారు.విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## వృత్తి విద్యా కోర్సులు జీవనోపాధిక ఉపయోగపడతాయి

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:



వృత్తి విద్యా కోర్సులు జీవనోపాధికి దోహదం చేస్తాయని ఏరియా జిఎం కృష్ణయ్య అన్నారు. సింగరేణి సేవా సమితి ఇల్లందు ఏరియా వారి ఆధ్వర్యంలో జె కే ఓసి విస్తరణ ప్రభావిత ప్రాంతా,పట్టణ నిరుద్యోగ మహిళలకు నిర్వహించిన వృత్తి విద్య కోర్సులకు సంబంధించినటువంటి ప్రావిణ్య పరీక్షను శుక్రవారం 9:30 గంటలకు జెకె కాలనీ నందు సింగరేణి హైస్కూల్లో నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూఈ వ్రాత పరీక్షను సింగరేణి సేవా సమితి, ఖాదీ గ్రామోద్యోగ మహా విద్యాలయం వారి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్ కి సంబంధించిన కోర్సులు నేర్చుకున్న మహిళలకు ఈ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కోర్స్ లు నేర్చుకున్న మహిళలు తప్పకుండా సకాలంలో ఈ వ్రాత పరీక్షకు సకాలంలో హాజరు కాగలరు అని తెలియజేశారు.

# విఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### విఓఏల సంఘం రాష్ట్ర జేఏసీ కార్యదర్శి శరత్ కుమార్

### ఖమ్మం జిల్లా విఓఏల జేఏసీ ఏర్పాటు

### ఏదులాపురం మున్సిపాలిటీ

*ప్రభాతవార్త సెప్టెంబర్ 18 :*

తెలంగాణ వ్యాప్తంగా ఏండ్ల తరబడి పనిచేస్తున్న విఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని విఓఏల సంఘం రాష్ట్ర జేఏసీ కార్యదర్శి శరశరత్ కుమార్,, వర్కింగ్ ప్రెసిడెంట్ పవన్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలపరిధిలోని వంశీకృష్ణ పంక్షన్హాల్ జరిగిన ఖమ్మం జిల్లా విఓఏ ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక సంవత్సరాల నుండి చాలీ చాలని డబ్బులతో వెట్టి చాకిరి చేస్తున్నా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా తమ సమస్యలను పట్టించుకోవట్లేదన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా ఉన్న విఓఏ లను నిరక్ష ్యం చేస్తే సహించమని వారు హెచ్చరించారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లా విఓఏల జేఏసీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా జంపాల రమేష్, అధ్యక్షులుగా కాటురి మణి, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల సుశీల, కోశాధికారిగా విజయకుమారి, జాయింట్ సెక్రటరీగా పసుపులేటి శ్రీలక్ష్మి ్మ, సెక్రటరీగా భక్తు రాంబాబు, వైస్ ప్రెసిడెంట్గా ముత్తమాల రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ జ్యోతిరెడ్డి, పద్మావతి, సలహాదారులుగా బాణోత్ భాస్కర్, సభ్యులుగా అరుణ ప్రసన్న లను ఎన్నుకున్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

*ఇల్లందు టౌన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:*

మండలంలోని 21 ఫిట్ జెడ్పీ హైస్కూల్లో 1985 - 86వ, సంవత్సరంలో 10వ, తరగతి చదివిన పూర్వ విద్యార్థులు గురువారం సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. సుమారు 40 సంవత్సరాల తర్వాత అందరు కలిసి వారు చదువుకున్న సమయంలో జరిగిన సంఘటనలు, తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని సంతోషంగా గడిపారు. కష్ట సుఖాలను ఒకరికి ఒకరు పంచుకున్నారు.



# జీవో నెంబర్ 64 రద్దు చేయాలి

## జేపీసీ నాయకులు డిమాండ్

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :*

ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న దినసరి కార్మికులకు పాత పద్ధతి లో వేతనలు చెల్లించాలని జీవో నెంబర్ 64 రద్దు చేయాలని జేపీసీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. గురువారం జేపీసీ ఆధ్వర్యంలో మల్లారం



సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి వినతి పత్రాన్ని తాసిల్దార్ కార్యాలయంలో అందించారు. సందర్భంగా జేపీసీ నాయకులు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, ప్రజా పందా నాయకులు రాము మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో దినసరి కార్మికుల వేతనాలు తగ్గించడం దుర్మార్గమని, కార్మికుల పొట్ట కొట్టే విధానాలు కాంగ్రెస్ మానుకోవాలని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు ఉద్యోగ భద్రత, వేతనాలు పెంచుతామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు కార్మిక వ్యతిరేక విధానాన్ని అవలంబిస్తుందన్నారు. ఈ విధానాల వల్ల గత పాలకులకు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అర్జున్, బత్తుల శ్రీను, మురహరి రఘు, వెంకన్న, సుబ్బారావు, వెంకటేష్, ఆదిలక్ష్మి ్మ, నాగమణి, రామలక్ష్మి ్మ, వెంకటమ్మ, భాస్కర్, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతను నివారించాలి

## పంటల ధ్వంసం చేయడాన్ని ఫారెస్ట్ అధికారులు ఆపాలి

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 18 ప్రభాత వార్త :*

తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత నివారించాలని, పోడు భూముల్లో ఫారెస్ట్ అధికారులు పంటల ధ్వంసం చేయటం ఆపాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము డిమాండ్ చేశారు. గురువారం అఖిల భారత ఐక్య సంఘం ఏయూకేఎస్ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అమర్లపూడి రాము మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి తీర్చాలని, రైతు పంటలకు స్వామినాథన్ సిఫార్సు ప్రకారం వ్యవసాయ ఉత్పత్తులకు సమగ్ర ఖర్చుల ప్రతిపాదన కనీస మద్దతు ధరను అన్ని పంటలకు నిర్ణయించాలని వాటిని ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతుల పంటలను అటవీ అధికారుల ధ్వంసం చేస్తున్నారని దీని మూలంగా గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వ పడుతుందని హెచ్చరించారు. పత్తిపై వేసిన 11 శాతం సుఖాన్ని పునరుద్ధరించాలని ప్రకృతి వైపరీత్యాలు, అతివృష్టి, వరదల వలన పంట నష్టపోయిన రైతులకు రూ : 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం పాల్వంత్ డివిజన్ అధ్యక్షుడు పండురి వీరబాబు, డివిజన్ నాయకులు వగ్గిల ప్రసాద్, మండల అధ్యక్షులు కుంజ కాంతారావు, తామ రాముడు, కుంజ పాపారావు, బండి ఆదినారాయణ, చాప ముత్యాలరావు, కేసరి వెంకటేష్, గంగాధర నాగమణి, తెల్లం నగేష్ తదితరులు పాల్గొన్నారు.




# తుమ్మలను కలిసిన పలువురు నాయకులు

*దమ్మపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మండల పరిధిలోని గండుగులపల్లి మంత్రి ఇంటివద్ద ఉభయ జిల్లాలకు చెందిన పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగింది. సత్తుపల్లి, కొత్తగూడెం పట్టణాలకు చెందిన నాయకులు తుమ్మ



లను కలుసుకొని వారి సమస్యలపై వినతిపత్రాలను స్వీకరించి సమస్యలను తెలుసుకున్నారు. అదే విధంగా ములకలపల్లి నాయకులు తాండ్ర ప్రభాకరన, బత్తుల అంజిలు తుమ్మలను మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగింది. ఈ క్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ మండలం



లో పామాయిల్ సాగు పెంచాలని, ములగ వెదురు పంటల పట్ల రైతులం దరిని 2చెతన్య పరచాలని అన్నారు. స్థానిక సమస్యలు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దృష్టికి తీసుకు వెళ్లాలన్నారు. అవసరమైతే భవిష్యత్తులో ములకలపల్లిలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి అయినా వెనకాడ బోమని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో ములకలపల్లి మండలం ముందుండాలని కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం కార్యకర్తలు అందరితో ఫోటోలు దిగి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.70లక్షలతో విద్యుత్ లెన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు

## ప్రారంభించిన ఎడిఇ వెంకటరత్నం

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వినాయకపురం సబ్ స్టేషన్ పరిధిలో గల గిరిజనులకు సంబంధించిన (ఆర్ఓఎఫ్ఆర్) భూముల్లో గురువారం విద్యుత్2లెన్‌లు,ట్రాన్స్ ఫార్మర్‌లను ఏర్పాటు చేశారు. రూ.70లక్షల వ్యయంతో 39 మంది గిరిజనులకు సంబంధించిన భూముల్లో ఏర్పాటు చేసిన వీటిని అశ్వారావుపేట ఎడిఇ వెంకటరత్నం ప్రారంభించారు. ఇందులో భాగంగా 100కెవిఎ, రెండు 63కెవిఎ ట్రాన్స్ ఫార్మర్‌లను ప్రారంభించగా వీటి ద్వారా సుమారు 400ల ఎకరాలు సాగు చేయబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ సంతోష్, 2లెన్ ఇన్‌స్పెక్టర్ తాటి ప్రసాద్, కాంట్రాక్టర్‌లు, రైతులు బాబూరావు, రమేష్ పాల్గొన్నారు.






# మూడు రోజులు పామాయిల్ ఫ్యాక్టరీలకు సెలవులు

## గెలలు తీసుకురావద్దని రైతులకు విజ్ఞప్తి

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:*

గత వారంలో అధిక వర్షాల నేపథ్యంలో అశ్వారావుపేట, అప్పారావుపేట పామాయిల్ కర్మాగారాలకు నిరంతరంగా పామాయిల్ గెలలు వస్తున్న నేపథ్యంలో రెండు కర్మాగారాలకు ఆయిల్‌ఫెడ్ అధికారులు మూడు రోజుల సెలవును ప్రకటించారు.రెండు కర్మాగారాలకు సెప్టెంబర్ 19, 20, 21 తేదీలలో రైతు సోదరులు పామాయిల్ గెలలు ఫ్యాక్టరీలకు తీసుకురావద్దని సెప్టెంబర్ 22 రోజున యదావిధిగా రెండు ఫ్యాక్టరీలకు గెలలు సరఫరా చేయాలని తెలిపారు.

# నిజాయితీ నిస్వార్థ రాజకీయాలకు నిలువుటద్దం కామ్రేడ్...జియావుద్దీన్.

## సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం.

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 18 (ప్రభాత వార్త)*

ప్రజా ఉద్యమకారుడు పోరాటయోధుడు ఉపాధ్యాయ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి ఎస్డి జయవుద్దీన్ బౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన చేసిన సేవలు శిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతాయని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్ర అన్నారు. మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో ఆయన సంస్కరణ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఎస్డి జియావుద్దీన్ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో ఉత్తమ సేవలు అందించి ఉమ్మడి రాష్ట్రంలో యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా పనిచేసే ఎన్నో ఉత్తమ సేవలు అందించిన అనంతరం ఆయన ఉపాధ్యాయ వృత్తి విశ్రాంతి తర్వాత సిపిఎం పార్టీ బాధ్యతలు చేపట్టి రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులుగా తిరుమలాయపాలెం మండల కార్యదర్శిగా పనిచేసే పార్టీ నాయకుల పేద ప్రజ!!!లమన్ననలు పొందారు. ఆయన తుది శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడి సిపిఎం పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశారు ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా ప్రజల మనసుల్లో నిలుస్తాయని కమ్యూనిస్టు భావాలు కలిగిన వారు ప్రజలకు సేవలు అందించే గుణం అలవర్చుకుంటారని ఆయనకు ఎన్ని ఇబ్బందులు వచ్చినా సిపిఎం పార్టీని నమ్మిన సిద్ధాంతాన్ని వదలలేదని ఆయన నిరాడంబర జీవితం భావితరాలకు ఆదర్శం అని ఆయన అన్నారు. జియావుద్దీన్ చిత్రపటానికి నివాళులర్పించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.కమ్యూనిస్టు భావాలను అలమరుచుకొని జియావుద్దీన్ చేసిన సేవలు మరవలేనివని, కమ్యూనిస్టు ఎదుగుదలకు ఆయన ఎంతో కృషి చేశారని, మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో ఆయన సంస్కరణ సభకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ,ఉపాధ్యాయ వృత్తిలో యూటీఎఫ్ నాయకులుగా సిపిఎం పార్టీ నాయకులుగా ఆయన ఎందరికో ఆదర్శంగా నిలిచారని, మన జీవితం మొత్తం ప్రజల సమస్యల పోరాటం కొరకు ఆరాటపడ్డారని అన్నారు. జియావుద్దీన్ లాంటి వ్యక్తుల జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో!!జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి,పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ,సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు,పాలేరు ఇంచార్జి బండి రమేష్,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందులు రాజేంద్రప్రసాద్, గొర్రెపాటి రమేష్, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రజా పందా మండల కార్యదర్శి సోమనబోయిన వెంకటేశ్వర్లు, నాగేశ్వరావు, వశపొంగు వీరన్న, దాసరి మహేందర్ పోలుపొంగు ముత్తయ్య పాల్గొన్నారు.



# డిప్యూటీ సీఎం ఆదేశాలతో పోలీసులు కన్నెర్ర

**ఇసుక వసూల్ రాజా పై కేసు నమోదు**

**అక్రమార్కులపై కొరడా ఝులిపించిన ఖాకీలు**

**పోలీసుల అదుపులో గుమస్తాలు**

*చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 18....*

మున్నేరులో యదేచ్ఛగా నిత్యం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొంతకాలంగా కొనసాగుతున్న ఇసుక అక్రమ రవాణాపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీంతో మండలంలోని చిన్నమండవ మున్నేటి నుంచి ఇసుక వ్యాప్నార చేసుకుంటున్న వారి వద్ద నుండి ఒక్కొక్క ట్రిప్ కు వేయి రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నట్లు ట్రాక్టర్ల యజమానులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ దందాకు ముఖ్యుడిగా ఉన్న సయ్యద్ షఫీపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ నాగులమీర తెలిపారు. అక్రమంగా మున్నేటిలో ఒక్కొక్క ట్రాక్టర్ నుంచి అక్రమంగా వసూలు చేస్తూన్న మరో ముగ్గురు గుమస్తాలను అదుపులో తీసుకుని వారిపై కూడా కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.. అసలు ముఖ్య పాత్ర పోషిస్తున్న షహీద్ షఫీ పరారీలో ఉన్నట్లు గుమస్తాలు ముగ్గురుని అదుపులో తీసుకున్నట్లు ఆయన తెలిపారు అంతేకాకుండా మున్నేరు నుంచి అక్రమంగా ఎవరు ఇసుక రవాణా చేసిన గాని అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాగా తాము ఇసుక వ్యాపారం చేయలేకపోతున్నామని కుటుంబ జీవనం దెబ్బతింటుందని అనేకమంది ఇసుక వ్యాపారులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అనంతరం విలేకరులకు ఆవేదన వ్యక్తం చేయడం కనిపించింది.




## ఉపాధ్యాయులకు ఏఐ పై శిక్షణా



*కారేపల్లి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:*

గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పరిజ్ఞానంతో విద్యాబోధన చేస్తున్నట్లు డీడీ టీ డబ్ల్యూ ఎన్ విజయలక్ష్మి, ఏసీఎంవో ఎల్. రాములు అన్నారు. ఏఐ తో విద్యభోధనలో గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీడీటీడబ్ల్యూ, ఏసీఎంవో లు మాట్లాడుతూ విద్య బోధనలో గిరిజన సంక్షేమ శాఖ నూతన ఒరవడిని తీసుకువస్తుందన్నారు. సులువైన బోధనకు ఏఐ వినియోగం అవశ్యకతను వివరించారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు ఏ ఐ పై నైపుణ్యత సాధించి తరగతి గదిలో అమలు పరచాలని కోరారు. ఖమ్మం జిల్లాలో ఏఐపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడం పూర్తయింది అన్నారు. ఉపాధ్యాయులకు రిసోర్స్ పర్సన్లు జే. గోపి, ఎస్.రమేష్, బి.బాల లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు బీ. ధర్మా, జీ. నాగరాజు, టీ. వెంకటరమణ, ఉపాధ్యాయులుఎం. బావు సింగ్, బీ. రాందాస్, బానుచందర్, రవి, సోమ్లా, రాములు పాల్గొన్నారు.

## పిల్లలకు నాణ్యమైన విద్యను అందించండి

*కామేపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:*

కామేపల్లి రైతు వేదికలో మూడు రోజుల పాటు నిర్వహించిన అంగన్వాడీ టీచర్ల శిక్షణ తరగతులు గురువారం ముగిసా యి.పోషణ బి పడాయి బి కార్యక్రమంలో భాగంగా శిక్షణ తరగతులు నిర్వహించా రు.రెండు సంవత్సరాల నుండి ఐదు సం వత్సరాల పిల్లలకు పూర్వ ప్రాథమిక వి ద్యా ప్రాముఖ్యత,సిలబస్ కు అనుగుణం గా టీచర్ లెర్నింగ్ మెటీరియల్ తయారీ, బాల్యంలోనే పిల్లల అంగవైకల్యం గుర్తించ డంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. పోషణ భీ,పడాయి భీ కార్యక్రమం అంగ న్వాడి కేంద్రాలను పోషకాహార కేంద్రాలు గా మాత్రమే కాకుండా విద్యను అందించే కేంద్రాలుగా మార్చడం,బాల్యంలోనే మా తృభాషలో నాణ్యత గల స్కూలు బోధన అందించడమే లక్ష్యం తో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది.అంగన్వాడీలు శిక్షణ పొంది పిల్లలకు నాణ్యత కూడిన విద్యను అం దించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీడీ పీఓ ఎన్. దయామణి,సూపర్వైజర్లు,పి. లక్ష్మి, వి.లలితమ్మ.జీ.కృష్ణకుమారి అంగ న్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## వేతనాలు సరిపోక కుటుంబాలు ఇబ్బందులు

*కారేపల్లి,సెప్టెంబర్ 18: ప్రభాత వార్త*

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా చాలు చాలని వేతనాలకు పని చేస్తున్న తమ కుటుంబాలు గడవలేని దీన పరిస్థితిలో ఉన్నాయని తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు,హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ నాయకుడు బొమ్మల అంజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్లో పనిచేస్తున్న డైలీ వేజ్,కాంటినిజెంట్ వర్కర్స్ ను పర్మినెంట్ చేసి పాత పద్ధతిలోనే జిల్లా కలెక్టర్ కె జెడ్ ప్రకారం వేధనాలు చెల్లించాలని ఆ సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన నిరవధిక సమ్మె గురువారంతో ఏడవ రోజుకు చేరుకుంది.ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలోని శాంతినగర్ ఆశ్రమ పాఠశాల ముందు ఏర్పాటు చేసిన దీక్ష శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత వారం రోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి,కారేపల్లి మండలాలకు చెందిన ఆశ్రమ పాఠశాలల దినసరి

## పెన్షన్లు పెంచాలని డివైఎఫ్ఐ డిమాండ్

*కారేపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*



వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళల పెన్షన్లు పెంచాలని, అలాగే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ డివైఎఫ్ఐ జిల్లా మండల కమిటీ నాయకులు గురువారం ఎంపీవో రవీంద్ర ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అదెర్ల వినయ్‌కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల జీవనోపాధి కోసం పెన్షన్లను పెంచి, కొత్త అర్హులకు కూడా మంజూరు చేయాలని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. లేని యెడల పోరాటాన్ని తీవ్రతరం చేయక తప్పదు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి మండల కార్యదర్శి అదెర్ల వినయ్‌కుమార్, అదెర్ల నాగార్జున, అదెర్ల నాగరాజు, గజ్జల సంపత్, మిట్ట గనుకుల సాంబ, చినుముల కమలాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.డివైఎఫ్ఐ జిల్లా కమిటీ, మండల కమిటీ నాయకులు ఏకమై వినతిపత్రం అందజేశారు.

## జర్నలిస్ట్ డాక్టర్ బాబురావుకు సన్మానజ్ఞాపిక.



*..కొణిజర్ల సెప్టెంబర్ 18 ప్రభాత వార్త:*

సీనియర్ జర్నలిస్ట్,ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డాక్టరేట్ అవార్డు గ్రహీత డాక్టర్ ఎంపీ బాబురావుకు ప్రముఖులు జ్ఞాపికను గురువారం బహూకరించారు.ఇటీవల కొద్ది కాలం క్రితం ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో డే స్ప్రేయింగ్ ఇంటర్నేషనల్ అమెరికా,ఇండియా సంయుక్త యూనివర్సిటీల ఆధ్వర్యంలో జర్నలిస్టు బాబురావుకు డాక్టరేట్ పట్టా అరుదైన గౌరవాన్ని అందుకున్న విషయం తెలిసిందే.ఈ సందర్భంగా వారికి అంబేద్కర్ జాతీయ సేవా రత్న అవార్డు కూడా రావటంతో రాష్ట్ర,జిల్లా ప్రముఖులు ముదుసు జాకోబు ప్రతాప్,కామల్ల కనకరత్నం,కొర్లపాటి చిరంజీవి,సీనియర్ జర్నలిస్టు ఉల్లోజు రమేష్ లుబాబురావుని మర్యాదపూర్వకంగా కలుసుకొని దుస్సాలువాతో సన్మానించి అనంతరం జ్ఞాపిక బహుకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టుగా డాక్టర్ బాబురావు పత్రిక రంగంలో ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందారని,అదేవిధంగా సమాజంలో కూడా తమకున్న శక్తి మేర పలు సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తించినటువంటి ఇంటర్నేషనల్ యూనివర్సిటీలు వారికి డాక్టరేట్ బహూకరించటం అంబేద్కర్ అవార్డు రావడం తమకెంతో సంతోషాన్ని కలిగించిందని చెప్పారు.వారు చేసినటువంటి సేవలు వారి జీవితానికి సంబంధించినటువంటి నాటి నుంచి నేటి వరకు వార్త కథనాన్ని ప్రచురించి వారికి జ్ఞాపిక రూపంలో అందజేయడం జరిగిందని వారు తెలియజేశారు.వారికి ప్రత్యేక కథనాన్ని రాసి అందించినటువంటి జర్నలిస్టు ఉల్లోజు రమేష్ ను వారు అభినందించారు.రానున్న కాలంలో వారు మరిన్ని ప్రశంసలు అందుకోవాలని ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.వారితోపాటు ప్రముఖులు కొట్టే నాగేంద్రబాబు నవీన్ బాబు స్వరూప రాణి తదితర ప్రముఖులు ఉన్నారు.

## మంత్రి పొన్నంని కలిసిన రావుల గోపిగౌడ్

*తల్లాడ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, జిల్లా గౌడ సంఘం నాయకులు రావుల గోపిగౌడ్ కలిశారు. గురువారం హైద్రాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిసి, ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళినట్లు గోపిగౌడ్ తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించారని, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

## నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు

*తల్లాడ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*



నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట అసోసియేట్ డీన్ డాక్టర్ జే.హేమంత కుమార్,డా.కె. రవికుమార్, డా.శిరీష సూచించారు.ఇటీవల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యూనివర్శిటి ద్వారా పంపిణీ చేసిన డబ్ల్యూజిఎల్ 44, సిద్ధి వరి క్షేత్ర సందర్శనను గురువారం ఏఓ ఎండి. తాజుద్దీన్, ఎఈఓ త్రివేణితో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రైతులు కళ్యాణపు వెంకటేశ్వర్లు, షేక్ మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

*.కారేపల్లి సెప్టెంబర్ 18.. ప్రభాతవార్త.*



సింగరేణి మండల తాసిల్దార్ అనంతుల రమేష్ మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి (శాంతినగర్)సమీకృత గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను గురువారం తనిఖీ చేశారు.మధ్యాహ్న భోజన పథకాన్ని తహశీల్దార్ పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు.పాఠశాలలోని బియ్యంను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ నాసిరకపు కూరగాయలతో వంటలు చేయవద్దని తెలిపారు.నాణ్యమైన వస్తువులను కొనుగోలు చేసి భోజనాన్ని అందించాలన్నారు.మధ్యాహ్న భోజన పథకంలో నిరక్ష్యం వహిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని,విద్యతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించాల్సిన బాధ్యత వార్డెన్ పై ఉందన్నారు.మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలన్నారు.ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ కార్యక్రమంలో హెచ్ఎం బీ.ధర్మా,జీ. నాగరాజు,టీ.వెంకటరమణ, ఉపాధ్యాయులు ఎం.బావు సింగ్,బీ. రాందాస్,బానుచందర్,రవి,సోమ్లా, రాములు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ కు నివాళులు అర్పించిన పోలీసులు

*కారేపల్లి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త*



కారేపల్లి పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు నిర్వహిస్తూ... ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ కు గురై హైదరాబాద్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న హెడ్ కానిస్టేబుల్ ఇస్లావత్ శివ గురువారం ఉదయం మృతి చెందారు. ఈ క్రమంలో మృతదేహాన్ని మృతిని స్వగ్రామమైన రాజేశ్వరపూరం కు తరలించారు. మరణ వార్త తెలుసుకున్న తెలుసుకున్న కారేపల్లి ఎస్సై గోపి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, తోటి పోలీసు సిబ్బంది మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# నాయుడు సత్యం దశ దిన కర్మలు హాజరైన మంత్రి, ఎమ్మెల్యే..



__సత్తుపల్లి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :__ సత్తుపల్లిమదర్ తెరిసా విద్యా సంస్థల అధినేత నియోజకవర్గ కమ్మ సంఘం నాయకులు నాయుడు వెంకటేశ్వరరావు తండ్రి స్వర్గీయ నాయుడు సత్యనారాయణ దశదినకర్మ గురువారంసత్తుపల్లి లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంకు రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత శాఖామంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రాష్ట్ర ఐడీసీ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు హాజరై స్వర్గీయ సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు చేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయుడు వెంకటేశ్వరావును పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మలతో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, సీనియర్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు, చల్లగుళ్ళ నరసింహారావు విద్యాసంస్థల అధినేత చలసాని సాంబశివరావు, కమలపాషా, పింగళి శామ్యూల్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అనాధ బాలల ఆశ్రమానికి చేయూత...

**- మేమున్నాం స్వచ్ఛంద సేవా సంస్థ వితరణ..**



__సత్తుపల్లి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :__

సత్తుపల్లి పట్నానికి చెందిన మేమున్నాం స్వచ్ఛంద సేవా సంస్థ గురువారం పలు వితరణలు చేశారు. ఏపీలోని తిరువూరులో భగవాన్ శ్రీ రమణ మహర్షి అందులు, వికలాంగులు, అనాధ బాలల సేవ ఆశ్రమానికి దాదాపు 12000 విలువైన 50 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా సేవా సంస్థ వ్యవస్థాపకుడు వెదుళ్ళ వీరబాబు మాట్లాడుతూ అభాగ్యులు, నిరాశ్రయులకు సేవా సంస్థండగా ఉంటుందని, భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. సేవా కార్యక్రమాలు చేసేందుకు తమ వంతు సాయం అందిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ సభ్యులు యోగేశ్వరచారి, అబిద్, సాయి, బేబీ కృష్ణ, కల్పన, ఝాన్సీ, శైలజ, మమత, భాస్కర్, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఆర్టీసీ డిఎంగా సునీత...



__సత్తుపల్లి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :__

సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి కొత్తగూడెం డిపోకు బదిలీ అయ్యారు. ఇక్కడ మూడు సంవత్సరాల నాలుగు నెలల పాటు విధులు నిర్వహించిన డి ఎం రాజ్యలక్ష్మి డిపోను లాభాల బాటలో నడిపించి పలుసార్లు రాష్ట్ర స్థాయిలో డిపోకు అవార్డులు రప్పించి పేరు తెచ్చుకున్నారు. జనరల్ బదిలీల్లో భాగంగా కొత్తగూడెం డిఎంగా బదిలీపై వెళ్లారు. ఈమె స్థానంలో నల్లగొండ డిపోలో విధులు నిర్వహిస్తున్న ఊటుకూరు సునీత పదోన్నతిపై సత్తుపల్లి డిపో మేనేజర్ గా బదిలీపై వచ్చారు. సత్తుపల్లి ఆర్టీసీడిపో మేనేజర్ గా ఊటుకూరు సునీత గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె స్వస్థలం నల్లగొండ కాగా ఆ రీజియన్ లోని సూర్యాపేట, నార్కెట్ పల్లి, దేవరకొండ, నల్లగొండ డిపోలలో ఎంఎఫ్‌గా పనిచేశారు. ఈ సందర్భంగా ఆమెకు అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, ఎం ఎఫ్ సిలువేరు సాహితి, వీబీట కిన్నెర ఆనందరావు, డిపో ఉద్యోగులు, సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికారు. సత్తుపల్లి డిపోను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, ఉద్యోగులు, సిబ్బంది, ప్రయాణీకులు ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజలు సహకరించాలని నూతనంగా విధుల్లో చేరిన డీఎం సునీత కోరారు.

## 22న చలో ఎస్పీడి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



__పెనుబల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:__

ఈ నెల 22వ తేదీన చలో ఎస్పీడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టియుసిఐ జిల్లా కోశాధికారి ఏ శరత్ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్ (టియుసిఐ) ఆధ్వర్యంలో పెనుబల్లి మండలలో ఉన్న కేజీబీవీ యుఆర్ఎస్ ల దగ్గర గురువారం ఆయన వర్కర్లను ఉద్దేశించి మాట్లాడుతూ సెప్టెంబర్ 22న కేజీబీవీ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, విద్యార్థుల సంఖ్యకు కనుగుణంగా పోస్టులు భర్తీ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వర్కర్లకి నైట్ డ్యూటీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి వర్కర్లందరూ జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 22న చలో ఎస్పిడి కార్యక్రమానికా జిల్లాలో పనిచేస్తున్న వర్కర్లు, నాన్ టీచింగ్, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, జ్యోతి, కరుణ, కోటిలింగం, పద్మ, కరుణకుమారి, కృష్ణవేణి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## రూ. 1.60 లక్షలతో ఉచిత చేతి పంపులు ఏర్పాటు

**- సిడిఎ కార్యదర్శి ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రెవ ఎనోష్ కుమార్**



__కల్లూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:__

మండల పరిధిలో యస్టీఆర్ కాలనీ చంద్రుపట్ల గ్రామంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ఆధ్వర్యంలో 1.60 లక్షల రూపాయలతో ఏర్పటుచేసిన మంచినీటి చేతిపంపులను గురువారం సిడిఏ కార్యదర్శి,ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు కొన్ని సంవత్సరాలుగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు తెలియజేయటం జరిగిందన్నారు. ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా 1.60 లక్షల రూపాయల విలువగల ఉచిత చేతిపంపులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.మండల పరిసర ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను ప్రజలు ఇబ్బందులు పడుతున్న చోట గుర్తించి వారి అవసరాలకు అనుగుణంగా ఉచితంగా చేతిపంపులను వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ,నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామస్తులు వారిని పూల మాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, తాళ్లూరి సుమన్, పూర్ణచంద్రరావు, గొల్లమందల ప్రసాద్, కాటమనేని వెంకటేశ్వరరావు, బొక్క వెంకటేశ్వర్లు, ఇనపనూరి ముత్తయ్య ,వల్లభనేని రవి గ్రామస్తులు,మాగంటి నాగేష్ ,మహిళలు పాల్గొన్నారు.




## 26న ఖమ్మం కలెక్టరేట్ ఎదుట చేపట్టే ఆమరణ నిరాహార దీక్ష విజయవంతం చేయండి...

**- దీక్ష పోస్టర్ను విడుదల చేసిన ఎమ్మెల్యే**

__సత్తుపల్లి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:__



జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ విద్యా, ఉద్యోగ,రాజకీయ రిజర్వేషన్ లను అమలు చేయాలని ఈనెల 26 కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ఆమరణ నిరాహార దీక్షను విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. గురువారం ఆమరణ నిరాహార దీక్ష సంబందించిన పోస్టరను సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా మట్టా దయానంద్ విజయకుమార్ చేతులు మీదగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆవిష్కరింప చేశారు. అనంతరం మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో రెండు బిల్లులను ప్రవేశపెట్టి గవర్నర్ కి పంపించామని అయినప్పటికీ గవర్నర్ స్పందించకపోవడం అటు భారతీయ జనతా పార్టీ బిల్లులను అడ్డుకునేటువంటి విధానం ప్రజాస్వామ్యంలో మంచిది కాదని బీసీలు 79 సంవత్సరాలుగా అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారి న్యాయబద్ధమైన కోరికను తీర్చవలసిన బాధ్యత రాజకీయ పార్టీల మీద ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం సీనియర్ నాయకులు వినుకొండ కృష్ణ, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జ్ మరీదు ప్రసాద్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మందపాటి పద్మావతి జ్యోతి, వెంకటేశ్వరరావు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## నాయుడు, మహేష్, దశదినకర్మలకు మాజీ ఎమ్మెల్యే...

__సత్తుపల్లి సెప్టెంబర్ 18 ప్రభావవార్త:__



సత్తుపల్లిపట్టణానికి చెందిన మదర్ తెరిసా సంస్థల అధినేత కమ్మ సంఘం నాయకులు నాయుడు వెంకటేశ్వరరావు తండ్రి నాయుడు సత్యనారాయణ దశ దిన కార్యక్రమం స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు కొత్తూరు ఉమామహేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అసలు హాజరై నాయుడు సత్యం చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయుడు వెంకటేశ్వరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మండల పరిధిలోని సత్యనారాయణపురం గ్రామానికి చెందిన ధారావత్ భాష కాంతంల కుమారుడు ధారావత్ మహేష్ దశ దిన కర్మలు పై గ్రామంలో గురువారం జరగగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితో పాటు కూసంపూడి రామారావు, దొడ్డ శంకర్ రావు, ఎస్.కె రఫి, మల్లూరి అంకం రాజు, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, సూరిబాబు, గుండ్ర రఘు, అమరవరపు కృష్ణారావు, మిదే శ్రీను, క్లబ్ వెంకటేశ్వరరావు, మరికంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిజేపి అన్ని స్థానాలలో పోటీకి సిద్ధం

### మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :*
స్థానిక సంస్థల ఎన్నికలలో బిజేపి అన్ని స్థానాలలో పోటీ చేస్తుందని ఆ పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి నందు వివిధ పార్టీలకు చెందిన పలువురు



మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ సమక్షంలో బిజేపి పార్టీలో చేరారు. బిజేపి పార్టీలో చేరిన వారందరికీ ఆయన పార్టీ కండువాలను కప్పి బిజేపి పార్టీ లోకి ఆహ్వానించారు. అంతకు ముందు బిజేపి పార్టీ పిలువు మేరకు సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలలో పోటీ చేసేందుకు పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో వైద్య శిభిరాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో బిజేపి మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, నాయకులు సూరపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన వెంకటరమణ, అల్లి భూలక్ష్మి ్ర, కొండా హర్షవర్ధన్, దేశబోయిన వేణుబాబు, మూడు రమేష్, శ్రీను పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదవాలి

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి

### ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త;*
విద్యార్థులు పట్టుదలతో చదవాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. గురువారం ప్రస్తుత విద్యా సంవత్సరంకు గాను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతనంగా అడ్మిషన్ పొందిన 200 మంది విద్యార్థులకు ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఏర్పాటైన ఏకైక మోడల్ డిగ్రీ కళాశాల నేలకొండపల్లి కళాశాల అని చెప్పారు. కళాశాలలో అనేక వసతులు కలిగి ఉన్నాయని, కళాశాలలో నిష్ణాతులైన అధ్యాపక బృందం, అధునాతన కంప్యూటర్ ల్యాబ్ లు, గ్రంథాలయం ఉన్నాయనన్నారు. ఇటీవలే బాలికలకు, బాలురకు ప్రత్యేక వసతి గృహాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఇక్కప్రైవేట్‌కు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. నేలకొండపల్లి పరిసర ప్రాంతంలోని ఇంటర్ పాసైన విద్యార్థులు స్థానిక కళాశాలలో అడ్మిషన్ పొంది ఇక్కడి సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఫ్రెషర్స్ డే వేడుకల్లో భాగంగా విద్యార్థులుఆటపాటలతో నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఎంతగానో అలరించాయి.




## ఉల్లాస్ లక్ష్యం నెరవేర్చాలి

### ఎంఈఓ బి.చలపతిరావు వెల్లడి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:*
నిరక్షరాస్యులైన వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు చేపట్టిన ఉల్లాస్ లక్ష ్యం ను నెరవేర్చాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని ఎం.ఆర్.సి కేంద్రం నందు ఉల్లాస్ కేంద్రాలకు



పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ బి.చలపతిరావు మాట్లాడుతూ 15 ఏళ్ల కు పై బడిన నిరక్షరాస్యులను గుర్తించాలని ఆయన సూచించారు. తొలి విడతలో మహిళలకు ప్రాధాన్యం కల్పించాలని ఆయన చెప్పారు. స్వశక్తి సంఘాల మహిళలు, ఉపాధి హామీ పథకం కూలీలు, ఐసీడీఎస్ లబ్దిదారులలో నిరక్షరాస్యుల గుర్తించాలని ఆయన అన్నారు. రాయటం, చదవటం, చిన్న లెక్కలు చేయటం నేర్పించాలని చెప్పారు. చదువు ద్వారా ఎలాంటి మోసాలకు గురి కాకుండా ఉంటారని ఆయన అన్నారు. ఉల్లాస్ కార్యక్రమంలో వాలంటీర్లుకు ఇప్పటికే శిక్షణను అందించినట్లు ఆయన చెప్పారు. నూరు శాతం అక్షరాస్యత మండలం గా జిల్లాలో ఆదర్శంగా ఉండేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ ప్రసాద్, వెంకటేశ్వర్లు, పుష్కర్, గ్రామదీపికల సంఘం ప్రతినిధి రాజపుత్ర పార్వతీబాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:*
విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగే పాలేరు డివిజన్ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ




గురువారం నేలకొండపల్లి నందు ఆ సంఘం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ 8 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యారంగం పట్ల ప్రభుత్వం నిరక్ష ్యం చేయటాన్ని వారు నిరసిస్తూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ , ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి!! నేత్రకంటి హరీష్, పాలేరు డివిజన్ అధ్యక్షుడు గాదె వరుణ్ కుమార్ , ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శీలం ఉమేష్, బోడ వెంకట్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు మద్రి సాయి, ప్రవీణు, రాము తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజ శ్రేయస్సు...

### సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం...

### రుక్కమ్మ జీవితం ఆదర్శప్రాయం...

*ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త*
విద్యతోనే సమాజం శ్రేయస్సు చెందుతుందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన మల్లిడి రుక్కమ్మ ఈనెల 9 వ తేదీన మరణించారు.ఈ సందర్భంగా సీతారాంపురం గ్రామంలో గురువారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మల్లిడి అప్పయ్య రుక్కమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు రమేష్ బాబు లక్ష రూపాయలతో తయారు చేయించిన 40 స్కూల్ బల్లాలను సీతారాంపురం,కొండాపురం ప్రాథమిక పాఠశాలలకు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తమ్మినేని మాట్లాడుతూ... రుక్కమ్మ జీవితం ఆదర్శప్రాయమని ఎంతోమంది కమ్యూనిస్టు కార్యకర్తలకు అన్నం వండి పెట్టిన మహా తల్లి అన్నారు.అప్పయ్య ఇల్లు కమ్యూనిస్ట్ కార్యకర్తలకు ప్రధాన స్థావరంగా ఉండదన్నారు.వారి కుమారుడు రమేష్ బాబు పేదల పట్ల చూపిస్తున్న ప్రేమ,వాత్సల్యం వేల కట్టలేనివి అన్నారు.రమేష్ బాబు ఉన్నత శిఖరాల అధిరోహించి పేద ప్రజలకు అండగా ఉండాలని తమ్మినేని ఆకాంక్షి ంచారు.ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ... సీతారాంపురం గ్రామ పాఠశాలను దత్తత తీసుకుంటానని,భవిష్యత్తులో పాఠశాలకు అవసరమైన టీవీ,ఇతర మోలిక సదుపాయాలు ఒక్కొక్కటిగా అందిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా రమేష్ బాబును పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్,ఖమ్మం 35వ డివిజన్ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు,సీపీఎం నాయకులు తమ్మినేని వీరభద్రయ్య,రంగారావు,కాంగ్రెస్ నాయకులు దండ్యాల వెంకటేశ్వరరావు,నాగండ్ల శ్రీనివాసరావు,మల్లిడి నవీన్ పాల్గొన్నారు.






## పూర్వవిద్యార్థుల సహకారంతో టై, బెల్ట్ అందజేత

*కూసుమంచి, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త) :*
నాయకన్ గూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన పూర్వవిద్యార్థులు టై, బెల్ట్ లను గురువారం అందజేశారు. ఈ



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూసుమంచి మండల విద్యాధికారి బీవీ రామాచారి, నాయకన్ గూడెం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం రవీందర్ రెడ్డి హాజరై అందజేశారు. పాఠశాల పూర్వ విద్యార్థులైన కిలారు రామారావు, కొండపల్లి జయపాల్ రెడ్డి 12వేల రూపాయలు ఖర్చుపెట్టి టై, బెల్టులను సమకూర్చారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తోటి వారికి సహాయం చేస్తూ మానవతా విలువలను పెంపొందించాలని కోరుతూ పూర్వ విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా చేతన ఫౌండేషన్ నుంచి పాఠశాలకు బహూకరించబడిన టీవీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణకుమారి, ఉపాధ్యాయులు రమాదేవి, నరసయ్య, నాగేందర్, భారతి, తదితరులు పాల్గొన్నారు.

## చావా భద్రమ్మ చిత్రపటానికి తమ్మినేని నివాళి

*కూసుమంచి, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త) :*
మండలంలోని ముత్యాలగూడెం గ్రామంలో చావా పుల్లయ్య సతీమణి చావా భద్రమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు గురువారం ముత్యాలగూడెం చేరుకొని చావా భద్రమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, సీపీఎం పాలేరు నియోజకవర్గ కార్యదర్శి బండి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు గొడవర్తి నాగేశ్వరరావు, మల్లెల సన్మతరావు, పార్టీ మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, మండల కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి, చేగొమ్మ సొసైటీ చైర్మన్ బడేటి శీను, వెంకన్న, గ్రామ శాఖ కార్యదర్శి సోమనబోయిన కృష్ణ, పార్టీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# పేద ప్రజల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి

**ప్రతిఒక్కరి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాం**

**మొదటివిడతగా 4.5లక్షల ఇండ్లు మంజూరు చేశాం**

**ఇంకా మూడు విడతలుగా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం..**

**ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో నిధుల జమ**

**కూసుమంచి పర్యటనలో మంత్రి పొంగులేటి**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**కూసుమంచి, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త) :** పేద ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి గురువారం కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కూసుమంచి గ్రామంలో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, చేగొమ్మ గ్రామంలో 49 లక్షల 50 వేలతో నిర్మించనున్న అంతర్గత సీసీ నిర్మాణాలకు, కేశవాపురం గ్రామపంచాయతీ చింతల తండా గ్రామంలో 20 లక్షల 50 వేలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ చేగొమ్మ గ్రామంలో 20 లక్షల రూపాయలతో ఆరోగ్యకేంద్రం, 20 లక్షల రూపాయలతో పంచాయతీ భవనం, మంచి నీటి పథకానికి 4.5 లక్షలు ఖర్చు చేసి పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు అందిస్తున్న సహకారంతో ప్రభుత్వం నుంచి కోట్ల రూపాయల తీసుకుని వచ్చి అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశామని తెలిపారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రైతుల రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడుతలలో తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తామని అన్నారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. అంతకుముందు మంత్రి కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 18 కళ్యాణలక్ష్మి శ్రీ, ఇద్దరు షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, వివిధ శాఖల అధికారులు, పార్టీనాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## వరి పంటలను సందర్శించిన కెవికె శాస్త్రవేత్తలు

**పంటల తెగుళ్ళకు రైతులకు పలు సూచనలు**

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 18(ప్రభాతవార్త):** వరి పంట క్షేత్రాలను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు,వ్యవసాయ శాఖ అధికారులు గురువారం సందర్శించారు.మండలంలోని మర్రిగూడెం,పెంట్లం గ్రామాల్లోని రైతులు పండిస్తున్న వరి పంటలను పరిశీలించి.పంటకు ఆశించిన బ్యాక్టీరియల్ ఎండు తెగులు,అగ్గి తెగుళ్లను గమనించారు.అగ్గి తెగులు నివారించడానికి ట్రైసైక్లోజోల్ మందును పిచికరి చేయాలని.బ్యాక్టీరియల్ ఎండు తెగులు నివారణకు నత్రజని ఎరువుల వాడకంను తాత్కాలికంగా వాయిదా వేయాలని.పురుగుమందులు ఒకలీటర్ నీటికి ప్లాంటోమైసిన్ 0.2 గ్రాములు లేదా అగ్రిమైసిన్0.4 గ్రాములు,కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు ముందుతో కలిపి పంటలపై పిచికారి చేయాలని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ భరత్,వ్యవసాయ శాఖ అశ్వారావుపేట డివిజన్ సహాయ సంచాలకులు పి రవి కుమార్,కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శివ,హేమంత్,వ్యవసాయ శాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారిణి జి అనుష,వ్యవసాయ శాఖ అన్నపురెడ్డిపల్లి మండల విస్తరణాధికారి ప్రశాంత్,రైతులు తాటి సూర్యం,తాటి మురళి,బొమ్మగోని ఎల్లయ్య ఉన్నారు.

# ఒకే గూటికి నాటి గురు శిష్యులు

**కత్తులు దూసిన రాజకీయ బరిలో ఒక్కటైన కిషోర్, పెంట్యాల**

**భట్టి విక్రమార్క వ్యూహంలో కలిసే నా మనసులు**

**చింతకాని మండలంలో కొనసాగుతున్న చర్చ**



**చింతకాని, ప్రభాతవార్త**

రాజకీయంలో శాశ్వత మిత్రులు శాశ్వత శత్రువులు అనే పదానికి అర్థం ఉండదని మరో మారు నిరూపనైంది. రెండు దశాబ్దాల కాలం పాటు వైరి వర్గంగా ఆధిపత్యం సాధించేందుకు రాజకీయ పార్టీల బరిలో వ్యూహాత్మక ఎత్తిగడ్డలతో పచ్చగడ్డి వేస్తే బగ్గుమనేలా కత్తులు దూసుకున్న చందంగా కొనసాగిన చింతకాని మండల రాజకీయ చిత్రం ఒక్కసారిగా మారిపోయింది. రాష్ట్ర రాజకీయాల్లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపును పాలనా పరంగానే కాకుండా రాజకీయ ఎత్తులు వేయడంలో దిట్టగా ప్రశంసలు పొందే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వేసిన చదరంగపు ఆటలో బలమైన ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీకి కొండంత అండగా బలమైన నాయకుడిగా ఉన్న పెంట్యాల పుల్లయ్య హస్తం గూటికి చేరువ కావడంతో చింతకాని మండలంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా చర్చ నీయాంశంగా మారింది. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీలో కీలక భూమిక పోషించిన పుల్లయ్య వద్ద అనుచరునిగా శిష్యరికం చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు డిప్యూటీ సీఎం ముఖ్య అనుచరుడు కూరపాటి కిషోర్ కాంగ్రెస్ పార్టీ కి గడిచిన నాలుగు ఎన్నికల్లో మండలంలో క్రియాశీలక పాత్రను పోషించాడు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్న క్రమంలో మండలంలోని... గ్రామంలో జరిగిన సంఘటన టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య రాష్ట్ర వ్యాప్త చర్చగా మారడంతో పాటు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకత్వం పెంట్యాల పుల్లయ్యకు మద్దతుగా గ్రామానికి వచ్చి మరీ భరోసాను కల్పించడం తెలిసిందే. అప్రతిహాస విజయాలను సొంతం చేసుకుంటూ నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న డిప్యూటీ సీఎం రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి ఆధిపత్యం సాధించే దిశగా వ్యూహాత్మక ఆలోచనలకు కార్యరూపంలోకి తీసుకువచ్చారు అని చెప్పవచ్చు. నియోజకవర్గంలో ప్రధానంగా బలమైన కమ్మ సామాజిక వర్గాన్ని ఈ సామాజిక వర్గంలో ప్రతిపక్ష పార్టీలలో ఉన్న బలమైన నాయకత్వాన్ని కాంగ్రెస్ పార్టీ గూటికి తీసుకువచ్చేందుకు అడుగులేస్తున్నారు. ఈ క్రమంలోనే మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు పార్టీలో చేర్చుకున్న భట్టి విక్రమార్క ఆ క్రమంలోనే అన్ని మండలాల్లో వ్యూహాత్మక పావులను కదుపుతున్నారు. దీనిలో భాగంగానే నిబద్ధత రాజకీయ విధానం కలిగిన పెంట్యాల పుల్లయ్య ను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకు వచ్చేందుకు ఇటీవల కాలంలో జరిగిన పరిణామాలు సత్ఫలితాన్ని ఇవ్వడం తెలిసిందే. కాగా కొత్త పాత నాయకుల కలయికలతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నెలకొన్న అంతర్ మదనాన్ని ఆవేదనలను చల్లారిచేందుకు కూడా ఆయన వ్యూహాత్మకంగానే అభివృద్ధి కమిటీల పేరుతో కమిటీలను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాల అభివృద్ధి బాధ్యతలను అప్పగిస్తుండడం భట్టి విక్రమార్క ఆలోచనలో ఒక అడుగు మాత్రమే. గడిచిన రెండు ఎన్నికల్లో ముదిగొండ చింతకాని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు పై సందిగ్ధత కొనసాగిన క్రమంలో ప్రస్తుతం చింతకాని మండలంలో ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ నాయకత్వాలను పార్టీలో చేర్చుకోవడం ద్వారా మండలాన్ని హస్తగతం చేసుకునే వ్యూహం కొనసాగుతోంది. ఇటీవల అనంతసాగర్ లో నూతలపాటి వెంకటేశ్వరరావు ద్వారా పెద్ద ఎత్తున నందిని విక్రమార్క సమక్షంలో చేరికల సందర్భంగా జరిగిన వివాదాన్ని పరిష్కరించేందుకుగాను స్వయంగా డిప్యూటీ సీఎం ఇరువర్గాలను పిలిపించు మరి సమన్వయం చేసి కలిసి పనిచేయాలని దిశా నిర్దేశించడం గమనించాల్సిన విషయం. ఇదే క్రమంలో మండలంలో తన అనుచరుడైన కూరపాటి కిషోర్ తో పాటు పార్టీలో చేరనున్న పెంట్యాల పుల్లయ్యను ఇరువురిని తీసుకొని స్వయంగా నాగిలిగొండ గ్రామానికి వెళ్లి పార్టీ కార్యకర్త పగడాలరాజు ఇంటి వద్ద తన కార్యకర్తలతో కలిసి టీ తాగి గ్రామంలోని ప్రజల సమస్యలపై ఆరా తీసి కిషోర్ పెంట్యాల పుల్లయ్యలను పరోక్షంగా పార్టీ శ్రేణులకు ప్రజలకు పరిచయం చేయడం ఆయన రాజకీయ వ్యూహానికి మచ్చుతునక. ఇప్పటివరకు ఒక ఎత్తు ఇక నుండి మరో ఎత్తు అనే రీతిలో నియోజకవర్గంలోనే కాకుండా జిల్లాలో బలమైన శక్తిగా కాంగ్రెస్ పార్టీని నిలపడంతో పాటు జిల్లా సమాగ్రాభివృద్ధిలో కీలక భూమిక పోషించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆలోచనల కార్యరూపానికి కొత్తగా పార్టీలో చేరనున్న బలమైన నాయకులే వారదులుగా మారనున్నారని చెప్పకనే చెప్పవచ్చు.

**పెంట్యాల కిషోర్ల మధ్య సయోధ్య కొనసాగేనా**

చింతకాని మండలంలో గడిచిన రెండు దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీకి ఆయువుపట్టుగా ఉన్న నాయకత్వం ప్రస్తుతం కొత్త వారి చేరికలతో అసంతృప్తి జ్వాలలతో రగిలిపోతుంది. నిన్నటి వరకు తమ నాయకునికి వ్యతిరేకంగా పావులు కలిపి తమపై పెత్తనాలు సాగించి నిర్బంధాలను కల్పించిన వారు ఈరోజు కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరి అన్నితమే అన్నట్లు వ్యవహరిస్తున్న పరిస్థితులను ఆకలింపు చేసుకోలేని పరిస్థితులు నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణుల్లో అంతర్మదనంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే చింతకాని మండలానికి చెందిన కూ రపాటి కిషోర్ , పెంట్యాల పుల్లయ్య ల మధ్య రాజకీయ వైరుధ్యం నిన్నటి వరకు కొనసాగింది. ప్రస్తుతం పుల్లయ్య కాంగ్రెస్ గూటికి చేరడంతో కిషోర్ తోపాటు ఆయన అనుచరులు ఈ విపత్కర పరిస్థితిని ఊహించలేకున్నారు. గతంలో గురు శిష్యులు లాగా ఉన్న ఈ ఇరువురు విడిపోయి రెండు దశాబ్దాలు కాగా ప్రస్తుతం కలిసి అడిగేయాల్సిన పరిస్థితులు రావడంతో ఈ ప్రయాణం ఎలా సాగనున్నదా అనే అంశంపై నియోజకవర్గ వ్యాప్తంగా రాజకీయ చర్చ జరుగుతోంది.ఇరువురికి సముచిత స్థానం కల్పిస్తానన్న అధినాయకుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భరోసా తో ఏ మేరకు ముందడుగు వేస్తారు అనేది వేచి చూడాల్సిందే.

# మహిళలు జీవనశైలిని మార్చుకోవాలి

*గరిడేపల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

:ప్రతి మహిళ తమ జీవనశైలిని మార్చుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ బి నరేష్ కోరారు. మండలంలోని ఎల్బీనగర్ గ్రామంలో గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం అనే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యపరంగా శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి మహిళ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు తమ జీవనశైలిని మార్చుకొని చిన్నపాటి వ్యాయామం, నడక, యోగ లాంటివి చేయాలని కోరారు. ఇంటిలో తయారు చేసుకునే ప్రతి ఆహారంలో ఉప్పు,



నూనెల పరిమాణాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో వచ్చే నెల అక్టోబర్ రెండవ తారీకు వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నాన్ కమ్యూనికపుల్ వ్యాధులకు సంబంధించి స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్ గ్రామంలో 42 మందికి వివిధ రకాల ఆరోగ్య పరీక్ష నిర్వహించి అవసరమైన మందులను అందించడం జరిగిందని తెలిపారు. గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం చిన్న పిల్లల వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని తెలిపారు. చిన్నపిల్లలకు సంబంధించిన రుగ్మతలు ఎవరికైనా ఉన్నట్లయితే వారు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ, సూపర్వైజర్లు అంజయ్య గౌడ్, వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్ఎం లు కవిత, విజయ, ఆశ కార్యకర్తలు భవాని, వెంకటమ్మ, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## బడుగడుగుల వీరస్వామి చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

*కామేపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త*

:కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పుచ్చకాయల అప్పా రావు బావ బడుగడుగుల వీరస్వామి చిత్రపటానికి కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య,జిల్లా కాం గ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య నివాళులర్పించారు.గురువారం నిర్వహించిన వీరస్వామి దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించి వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. వీరస్వామి మృతి తీ రని లోటు అని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు నల్లమోతు వెంకట నరసయ్య పాల్గొన్నా రు.

## రేషన్ దుకాణాలపై పౌరసరఫరాల శాఖ ఆకస్మిక తనిఖీలు

## రెండు చౌక దుకాణాల రేషన్ డీలర్లపై 6ఏ కేసు నమోదు

*కొణిజర్ల సెప్టెంబర్ 18 ప్రభాత వార్త:*

ఖమ్మం జిల్లాలోని చౌక దుకాణాల తనికి లో భాగంగా జిల్లా పౌర సరఫరాల అదికారి, క్షేత్ర స్థాయి అదికారులయుక్తముగా కొనిజర్ల మండలం సలేబంజర గ్రామంలోని చౌక దుకాణం నెం.2235025 ను గురువారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఇట్టి తనికిలో భాగంగా చౌకదుఖానమునకు సెప్టెంబర్ మాసమునకు మొత్తం 86.76 క్వింటాళ్లు కేటాయించగా, తేది:01.09.2025 నుండి 18.09.2025 వరకు కేవలం 7.31 క్వింటాళ్లు మాత్రమే లబ్దిదారులకు పంపిణీ చేసినట్టుగా గుర్తించడం జరిగింది. ఇట్టి చౌకదుఖానం నందు ప్రస్తుతం గురువారం నాటికి 79.45 క్వింటాళ్లు భౌతీక నిల్వగా వుండవలసి వుండగా, కేవలం 1.00 క్వింట మాత్రమే నిల్వ ఉన్నట్లుగా గుర్తించినారు.అనంతరం అట్టి నిల్వను జప్తు చేసి, సమీప గ్రామ డీలర్ కు తగు భద్రత నిమిత్తం అప్పగించం జరిగిందని.పేదల బియ్యాన్ని పక్క దారి పట్టించిన సదరు డీలర్ అయిన బాదావత్తు. బిచ్చ తండ్రి ఆవోజీ పై 6ఏ కేసు నమోదు చేయగా, అనంతర తనిఖీల్లో భాగంగా మధిర మండలం రొంపిమల్ల గ్రామము నందు డిటిసిఎస్ మధిర వారు



చౌకదుకానము నెం.2245010 ను ఆకస్మిక తనికి చేయగా ఇట్టి దకాణము నందు 19.20 క్వింటాళ్ల వుండవలసిన బియ్యం కన్నా తక్కువ గా ఉండడాన్ని గుర్తించి, ఇట్టి చౌకదుకాణం డీలర్ అయిన రావుట్ల. చిన్న పుల్లయ్య తండ్రి బ్రహ్మయ్య అను వారి పై 6ఏ కేసు నమోదు చేయడం జరిగిందని పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి తెలిపారు.వాస్తవానికి జిల్లాలోని అన్నీ చౌక దుకాణాలకు సంభందించి అభియోగములు వస్తున్నడీలర్లుపై క్షేత్ర స్థాయిలో సిబ్బంది తగు విచారణ జరిపి, అవకతవకలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి తనిఖీల్లో పౌరసరఫరాల శాఖ సిబ్బంది, ఆయా చౌక దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.

## 56 మందికి వైద్య పరీక్షలు



*నేరేడుచర్ల సెప్టెంబర్ 18 ప్రభాతవార్త*

ఆరోగ్య మహిళ శక్తి వంతమైన కుటుంబం కార్యక్రమం లో భాగంగా గురువారం నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరంలో స్త్రీలు, చిన్నారులకు కలిపి 56 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ప్రభుత్వ వైద్యాధికారిణి పున్న నాగిని తెలిపారు .డాక్టర్ నరేష్ చిన్న పిల్లల కు వైద్య పరీక్షలు నిర్వహించగా మహిళలకు ప్రభుత్వ వైద్యాధికారి పున్న నాగిని పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. కార్యక్రమం లో సి హెచ్ ఓ సల్వాది శ్రీనివాస్, సూపర్ వైజర్ ధనమ్మ, వెంకటేశ్వర్లు డిఈఓ జ్యోతి, ఏఎన్ఎం రేణుక పాల్గొన్నారు.

## ట్రావన్ కోర్ నుండి హుజూర్ నగర్ వాసి జగదీష్ కి ఆహ్వానం

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:*



కేరళ రాష్ట్రం శబరిమల లోని ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న 75 వ కంక్లేవ్ లో హుజూర్ నగర్ కు చెందిన విద్యుత్ శాఖ లైన్ మెన్ దోడ్డారపు జగదీ ష్ కు అతిదిగా రావాలని ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు . ఈ విష యంలో దొడ్డారపు జగదీష్ గురువారం విలేకరులతో మాట్లా డుతూ తిరువనంతపురం లోని ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు ఆధ్వర్యం లో ఈ నెల 20 న 75 ఏళ్ళ వేడుక కేరళ ప్రభుత్వం తో కలిసి శబరిమల లోని పంపానది ఒడ్డున అగోలా గ్లోబల్ అయ్యప్ప కంక్లేవ్ గా ఘ నంగా నిర్వించనున్నారని తెలి పారు . ఈ కాంక్లేవ్ లో ప్రపంచ ములో ఉన్న అయ్యప్ప భక్తుల ను ఒకే వేదికపైకి తీసుకు వచ్చి అయ్యప్ప స్వామితత్వం, భక్తి, వైదిక మత సాంస్కృ తిక విలు వలను పంచుకోవడం, భక్తుల అనుభవాలు, సమస్యలు, అభివృద్ధి పనుల గురించి చర్చిం చడం తో పాటు ఆధ్యాత్మికతను విస్తరించడం పై భక్తుల అభిప్రా యాలను తెలుసుకుని ట్రావెన్కో ర్ దేవస్థానం బోర్డు నిర్ణయం తీసుకొనున్నట్లు ఆయన తెలి పారు . ప్రపంచంలోని వివిధ దేశాల నుండి దాదా పు 3 వేల మంది ప్రతినిధులు ఈ సమ్మేళ నం లో పాల్గొంటారని ఇందులో కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవు తున్నారని ఆయన తెలిపారు. తాను గత 29 ఏళ్లు గా అయ్య ప్ప మాల దారణ చేస్తూ అయ్య ప్పను దర్శించుకుంటున్నట్లు చెప్పారు. ఈ గ్లోబల్ స్థాయి సమావేశానికి ప్రత్యేకంగా కొంత మందిని ఎంపిక లో భాగంగా తనకు అవకాశం రావడం పట్ల సంతోషపడుతున్నట్లు తెలిపా రు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయాలని పాదయాత్ర



*హుజూర్ నగర్ రూరల్ ,సెప్టెంబర్ 18 , ప్రభాతవార్త :*

మండలంలోని సీతారాంపురం గ్రామంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించి ఇళ్ల ను పూర్తిచేసి పేదలకు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. ఎనిమిదేళ్లుగా అసంపూర్తిగా నిర్మించి ఉన్న ఇళ్లను పూర్తి చేసి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని గత కొంతకాలంగా పలు మార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోక పోవడంతో సిపియం పార్టీ ఆద్వర్యంలో గ్రామస్తులు గురువారం సీతారాంపురం నుండి హుజూర్ నగర్ లోని ఆర్ డి ఓ కార్యాలయం వరకు 14 కిలోమీటర్లు పాదయాత్ర చేసి కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం కార్యాలయ సూపరిండెంట్ కు వినతి పత్రం అందించారు . ఈ సందర్భంగా మల్లు నాగార్జున రెడ్డి , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు లు మాట్లాడుతూ గ్రామంలో ఇల్లులేని పేదలకోసం 2017లో 25 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టి మద్యలోనే వదిలేశారని చెప్పారు . అసంపూర్తిగా ఇళ్లను పూర్తిగా నిర్మించి అర్హులైన లబ్దిదారులకు ఇవ్వాలని ఏడాది నుంచి సిపిఎం పార్టీ ఆద్వర్యంలో పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని అన్నారు . అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లను పూర్తి చేసి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు . కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, షేక్ యాకూబ్ ,వట్టెపు సైదులు , దుగ్గి బ్రహ్మం, పోసనబోయిన హుస్సేన్, శీలం శ్రీను, తంగేళ్ల వెంకట చంద్ర, చందాల బిక్షం, సిద్దల వెంకటయ్య ,వెల్లంశెట్టి వీరస్వామి, షేక్ ఖాసిం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న శ్రీలత రెడ్డి

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:*



హుజూర్ నగర్ పట్టణంలో ఇటీవల మరణించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దివంగత గెల్లి అప్పారావు గెల్లి అరుణ ల కుటుంబ సభ్యు లైన గెల్లి రవి, అర్చనల తో పా టు దివంగత దొంతిరెడ్డి రామిరెడ్డి భార్య పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మల ను బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి పరామర్శించి వారి మరణాలకు చింతిస్తూ దివంగతులైన వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు కొండా హరీష్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఉమామ హేశ్వరరావు, నాయకులు సంకలమద్ది సత్యనారాయణ, తాళ్ల నరేందర్ రెడ్డి, దేనుమకొండ రామారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు తక్షణమే భర్తీ చేయాలి

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగా ణ రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి ధూళి పాళ ధనుంజయ నాయుడు రా ష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురు వారం హుజూర్ నగర్ నియోజక వర్గ కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు, బీసీ నేత జడ శ్రీనివా స్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జక్కుల రమేష్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకే తక్షణమే నోటిఫికేషన్ ఇచ్చి ప్రక్రియను పూర్తి జరపాలని, గ్రూప్ 1 ఫలితాలపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం అప్పీల్ కు వెళ్లకుండా గ్రూపు 1 అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఎలాంటి అవకత వకలు జరగకుండా చూసి నిర్వహించాలని కోరారు. విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహి స్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఖాళీగా ఉన్న 30 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసేందుకు తక్షణమే చర్య లు చేపట్టాలని కోరారు. పాఠ శాలల్లో మ్యాథ్స్, సైన్సు, ఇంగ్లీషు బోధించేందుకు టీచర్లు లేక సరైన విద్యా ఫలితాలు రాకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు రాక స్కూళ్లు, కాలేజీలు మూతపడే పరిస్థితి దాపురించిందని వెంటనే పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని అన్నారు. ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం విషయంలోనూ అలసత్వం ప్రదర్శించకుండా తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టి ముందుకు సాగాలని ఆయన హితబోధ చేశారు